వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 8
గురువారం, డిసెంబరు 4, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఇక మొత్తం నాలుగు బ్యాంకులే...

**ముంబై, డిసెంబర్ 3, (వాయిస్ టుడే):** ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులను విలీనం చేసింది. అప్పట్లో కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం సంచలనం సృష్టించింది.. ఇప్పుడిక మల్లి విడత విలీన ప్రక్రియకు కేంద్రం సిద్ధమవుతున్న తెలుస్తోంది. ఇప్పటికిప్పుడు కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక అసలైన అంతరార్థం ఏంటనేది సామాన్యులకు అంతు పట్టకుండా ఉంది. ప్రస్తుతం మన దేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు 12 వరకు ఉన్నాయి. వీటి సంఖ్యను నాలుగు వరకు తగ్గించాలని కేంద్రం భావిస్తోంది. తద్వారా నాలుగు పెద్ద బ్యాంకులుగా మారుస్తామని చెబుతోంది.. ఇకపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా %-% యూనియన్ బ్యాంకులు మాత్రమే ఉంటాయని తెలుస్తోంది. మిగతా బ్యాంకులను వీటిలో విలీనం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంకు విలీనం. గతంలో యూనియన్ బ్యాంకులో ఆంధ్ర బ్యాంకు విలీనమైంది. ఇప్పుడు కెనరా బ్యాంకు, యూనియన్ బ్యాంక్ విలీనం

- మిగతా 2వ పేజీలో



## మింగడానికి మెతుకు లేదు కానీ.. మీసాలకు సంపంగి నూనె..

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శలు

**హైదరాబాద్, డిసెంబర్ 3 (వాయిస్ టుడే) :** మింగడానికి మెతుకు లేదు కానీ.. మీసాలకు సంపంగి నూనె అన్నట్టుంది రేవంత్ రెడ్డి తీరు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఓయూ లా కాలేజీ మెస్‌లో పాడైపోయిన అన్నం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి 1000 కోట్లు ఇస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి గారు.. కనీసం విద్యార్థులకు ఒక పూట మంచి భోజనం పెట్టలేకపోవడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో గొడ్డుకారం, గురుకులాల్లో పురుగుల అన్నం, ఇప్పుడు యూనివర్సిటీల్లో పాడైపోయిన భోజనం.. ఇదేనా కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సాధించిన ఘనత అని నిలదీశారు. అడుగడుగునా యూనివర్సిటీ పర్యవేక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.ేంవంత్ రెడ్డి గారూ.. మీ చేతగానితనంతో విద్యార్థుల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని ఆగం చేయకండి అని హరీశ్‌రావు హితవుపలికారు. ఇప్పటికైనా ప్రగల్భాలు మాని.. విద్యార్థులకు కడుపునిండా మంచి భోజనం పెట్టండని సూచించారు. మింగడానికి మెతుకు లేదు కానీ.. మీసాలకు సంపంగి నూనె అన్నట్టుంది రేవంత్ రెడ్డి గారి తీరు.ఓయూ లా కాలేజీ మెస్‌లో పాడైపోయిన అన్నం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోంది.



## రేవంత్ అధికార దుర్వినియోగం చేస్తున్నారు

### జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, డిసెంబర్ 3, (వాయిస్ టుడే):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రజాధనంతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఎన్నికల కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. సర్పంచ్ ఎన్నికలు జరుగుతున్నా సీఎం టూర్ షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి మేము అభ్యంతరం చెబుతున్నామని.. అర్బన్ ఏరియాల్లో ప్రజాధనంతో మీటింగ్ పెట్టి సర్పంచ్ ఎన్నికల్లో సీఎం ఓట్లు అడిగే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ టూర్ మీద ఆంక్షలు పెట్టాలి. లేదంటే నిలిపివేయాలని

- మిగతా 2వ పేజీలో

# మోడీతో రేవంత్ భేటీ

### వరాలు ఇవ్వాలని వినతి



**న్యూఢిల్లీ, డిసెంబర్ 3, (వాయిస్ టుడే):** ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని మోడీని ప్రత్యేకంగా ఆహ్వానించారు. పార్లమెంట్లో ప్రధానితో జరిగిన ఈ భేటీలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను సీఎం ప్రధానికి అందించారు.కేంద్ర ప్రభుత్వం ఎంచుకున్న వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా .. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా

- మిగతా 2వ పేజీలో




# కాళేశ్వరం కూలేశ్వరం అయింది

### కానీ గౌరవెల్లిని నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేస్తాం: సీఎం రేవంత్ రెడ్డి

### ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులుగా చేస్తున్నాం

**హుస్నాబాద్, డిసెంబర్ 3 (వాయిస్ టుడే):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అక్కన్నపేట్ రోడ్డులో అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాల బహిరంగ సభలో ఈరోజు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు.

సీఎం మాట్లాడుతూ.. "సర్దార్ సర్వాయి పాపన్న నేతృత్వంలో బహుజన రాజ్యానికి పునాదులు వేసిన గడ్డ ఇది. తెలంగాణ సాధనలో కరీంనగర్ ప్రజలు చేసిన పాత్ర శాస్వతం."

సోనియమ్మ ఇచ్చిన మాట నిలబెట్టుకుంది – తెలంగాణ రాష్ట్ర హామీ కరీంనగర్ వేదికగానే "కరీంనగర్ వేదికగా సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చింది. ఆ మాటను నిలబెట్టి రాష్ట్రాన్ని సాధించింద"ని సీఎం రేవంత్ గుర్తుచేశారు. ఇటీవలి రోజుల్లో సోనియాగాంధీని కలిసి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు ఆహ్వానం అందించానని తెలిపారు. అలాగే మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ప్రధాని మోడీని కూడా సమ్మిట్‌కు ఆహ్వానించానని తెలిపారు.

#### డిసెంబర్ 3ప్రజా పాలన ఆరంభమైన రోజు

"మీ ఓటును ఆయుధంగా మార్చి దుర్మార్గ పాలనను అంతమొందించిన రోజు డిసెంబర్ 3" అని పేర్కొంటూ, అదే రోజు శ్రీకాంతాచారి అమరుడైన రోజని ఆయన స్మరించుకున్నారు. "శ్రీకాంతాచారి ఆశయ సాధనలో భాగంగా మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. మరో రెండున్నరేళ్లలో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం."

#### కాళేశ్వరం కూలేశ్వరం – గౌరవెల్లి పూర్తి హామీ

బీఆరెస్ పాలనలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లోపాలతో కూలిపోగా, "కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. గౌరవెల్లి- గండిపెల్లి ప్రాజెక్టులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేస్తాం" అని సీఎం స్పష్టం చేశారు.

#### వాగ్దానాల అమలు – ముఖ్యమంత్రి వివరాలు

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పనితీరు వివరాలను ప్రజలకు తెలియజేస్తూ

రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ అమలు

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు రూ. 1 లక్ష 4 వేల కోట్లు ఖర్చు

అమ్మఒడి తరహాలోమహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కోసం రూ. 8 వేల కోట్లు వెచ్చింపు

- మిగతా 2వ పేజీలో

## నా మాటలు వక్రీకరించారు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 3, (వాయిస్ టుడే) :** ఉత్తర భారతదేశంలో బీజేపీ తనను పాప్యులర్ చేస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులను ఆయన కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వం తన నేతృత్వంలో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. నిన్న డీసీసీ అధ్యక్షుల సమావేశంలో తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.హిందూ సమాజం వంటిదే కాంగ్రెస్ పార్టీ అని అంతర్గతంగా జరిగిన కార్యక్రమంలో తాను పేర్కొన్నానని ఆయన అన్నారు. పార్టీ నేతగా ఎలా పని చేయాలనే అంశాన్ని వివరిస్తున్న క్రమంలో తాను చేసిన వ్యాఖ్యలపై విమర్శలు చేయడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ డిపాజిట్ కోల్పోయిందని, ఆ ఆవేదనతోనే తన వ్యాఖ్యలను వివాదాస్పదం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన అంశాలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.హిందూ మతంలో కోట్లాది మంది దేవతలు ఉన్నారని, వివాహం కానివారికి హనుమంతుడు, రెండు పెళ్లిళ్లు చేసుకునేవారికి మరొక దేవుడు, మద్యపానం చేసేవారికి ఇంకొక దేవుడు ఉన్నారని, అదేవిధంగా మల్లమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ వంటి దేవతలు కూడా ఉన్నారని డీసీసీ అధ్యక్షుల సమావేశంలో ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. కల్లు పోసి, కోడిని బలిచ్చే వారికి ఒక దేవుడు, పప్పన్నం తినేవారికి సైతం ఒక దేవుడు ఉన్నారని, మనకు అన్ని రకాల దేవుళ్లు ఉన్నారని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## మాటలు వక్రీకరించొద్దు..

### టీ నేతలకు జనసేన స్వీట్ వార్నింగ్

**హైదరాబాద్, డిసెంబర్ 3, (వాయిస్ టుడే):** పల్లె పండుగ 2.0' లో భాగంగా కోనసీమ లోని రాజోలు నియోజకవర్గం లో రీసెంట్ గానే పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కోన సీమ కొబ్బరి చెట్లను చూసి తెలంగాణ జనాలు దిష్టి పెడుతున్నారు, అందుకే అవి ఎండిపోతున్నాయి అంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు రేపాయి. ఎక్కడ చూసినా దీని గురించే చర్చ. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలను అవమానించాడని , తక్షణమే ఆయన క్షమాపణలు చెప్పాలని ముందుగా BRS పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఇక నేడు తెలంగాణ మంత్రులు ఒక్కొక్కరుగా మీడియా ముందుకొచ్చి పవన్ కళ్యాణ్ పై తీవ్రమైన విమర్శలు చేస్తూ, నీ సినిమాలను తెలంగాణ లో ఆడనివ్వం, మర్యాదగా క్షమాపణలు

- మిగతా 2వ పేజీలో



## హైదరాబాద్‌లో గ్లోబల్ సమ్మిట్ ప్రధానిని ఆహ్వానించిన సీఎం రేవంత్

బుధవారం ఉదయం 11 గంటలకు పార్లమెంట్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ నెల 8,9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్‌సమ్మిట్‌కు హాజరుకావాలని ప్రధానిని ఆహ్వానించారు. తరువాత పార్లమెంట్‌లో లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, పలువురు కేంద్రమంత్రులను కలిసి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు అహ్వానించారు.

## సెకండ్ కోసం కమలం కసరత్తు



**హైదరాబాద్, డిసెంబర్ 3, (వాయిస్ టుడే):** తెలంగాణ సర్పంచ్ ఎన్నికలపై అన్ని పార్టీలు సీరియస్‌గా ఫోకస్ పెట్టాయి. రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలవాలంటే గ్రామాల్లో బలంగా ఉండాలని..సర్పంచ్ ఎన్నికల్లో అప్పర్ హ్యాండ్ కోసం అధికార కాంగ్రెస్.. ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. అయితే బీజేపీ కూడా తామేం తక్కువ కాదంటోంది. కాంగ్రెస్‌కు ఆల్టర్నేట్ తామేనని చెప్తున్న కమలనాథులు..సర్పంచ్ ఎన్నికల్లో దాన్ని ప్రూవ్ చేయాలని భావిస్తున్నారట.బీజేపీ జాతీయ సంస్థాగత ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ పార్టీ నేతలతో కీలక సమావేశం నిర్వహించి..2028 ఎన్నికలే లక్ష్యంగా దిశానిర్దేశం చేశారట. ఇప్పటినుంచే కార్యాచరణ సిద్ధం చేసి వాటి అమలుకు నాయకులు సంసిద్ధంగా ఉండాలని డైరెక్షన్స్ ఇచ్చారట. లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటితేనే..

- మిగతా 2వ పేజీలో




# ఇక మొత్తం నాలుగు బ్యాంకులే...

(మొదటి పేజీ తరువాయి)

అయ్యే అవకాశం కనిపిస్తోంది. వీటికింద ఇండియన్ బ్యాంకు, యూకో బ్యాంక్ లను తీసుకొస్తారని ప్రచారం జరుగుతుంది. తద్వారా ఏర్పాటయ్యే పెద్ద బ్యాంకు తోపాటు, వచ్చే రోజుల్లో కేవలం ఎస్బిఐ, పిఎన్బి, బి ఓ బి లను మాత్రమే కొనసాగించే ఆలోచనలో కేంద్రం ఉన్నట్టు తెలుస్తోంది. ఇక ఇతర మధ్య తరహా ప్రభుత్వ రంగ బ్యాంకులైన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఎస్బిఐ, పిఎన్బి, బి ఓ బి లో విలీనం చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. మరోవైపు పంజాబ్ అండ్ సింధు బ్యాంకుపై ఇప్పటివరకు కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ఇప్పటికైతే విలీనం గురించి చర్చలు మాత్రమే జరుగుతున్నాయి. ఆర్థిక మంత్రి ఆమోదం కోసం ఫైల్ పంపించిన తర్వాత.. అక్కడి నుంచి అనుమతి అనేది లభించిన తర్వాత.. క్యాబినెట్ సెక్రటేరియట్ లో ఉన్నతాధికారుల అభిప్రాయాలను తీసుకుంటారు. ఆ తర్వాత ప్రధాన కార్యాలయం వరకు పంపిస్తారు. మార్కెట్లను నియంత్రించే సెబీ పరిశీలనకు కూడా ఈ ఫైల్ వెళు ంది. ఇవన్నీ ఓకే అయితే వచ్చే ఏడాది విలీన ప్రక్రియ పూర్తవుతుంది. ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడత విలీన ప్రక్రియలో 27 నుంచి 12 వరకు బ్యాంకుల సంఖ్యను తగ్గించారు. బ్యాలెన్స్ షీట్లను బలోపేతం చేయడం.. కార్యాలయాల సామర్థ్యాన్ని మెరుగుపరచడం.. అంతర్జాతీయంగా పోటీని పెంచడం వంటి వాటి ద్వారా బ్యాంకుల విలీన ప్రతిపాదనను ఆర్థిక శాఖ రూపొందించినట్లు తెలుస్తోంది.. పెద్ద బ్యాంకులుగా ఏర్పాటు చేయడం వల్ల ఖాతాదారుల్లో కూడా విశ్వసనీయత పెరుగుతుందని ఆర్థిక శాఖ అధికారులు భావిస్తున్నారు.

# రేవంత్ అధికార దుర్వినియోగం చేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

మొదటి రోజే మేము డిమాండ్ చేశామని.. ఎన్నికల కమిషన్ కు లేఖ కూడా రాశామన్నారు. ఆ సందర్భంగా ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి సూచిస్తామని ఈసీ అధికారులు మాకు చెప్పారు. కానీ సీఎం మాట్లాడిన మాటలు కచ్చితంగా మొరల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించే విధంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటల కాపీలను మేము ఈసీకి అందజేశామని.. గతంలో సర్పంచ్ ఎన్నికల సమయంలో రాష్ట్రం మొత్తం ఎలక్షన్ కోడ్ ఉండేదన్నారు. కానీ ఆ తర్వాత మున్సిపాలిటీ పరిధిలో కోడ్ లేకుండా మినహాయింపు తెచ్చారని ఈ లూప్ హోల్స్ అడ్వంటేజ్ గా చేసుకొని సీఎం ప్రయోజనం పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ధనంతో నిన్న స్కూల్ పిల్లలను నింపి మీటింగ్ పెట్టారు. రాష్ట్రంలో ఫెయిర్ అండ్ ఫ్రీ గా ఎన్నికలు జరగాలంటే వెంటనే సీఎం టూర్ ని నిలిపివేయాల్సిందేనన్నారు. కేంద్ర ఎన్నికల సంఘాన్ని కూడా ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరుతామని కవిత ప్రకటించారు. అదే విధంగా చాలా ఏరియాల్లో యాక్షన్ నిర్వహిస్తూ సర్పంచ్ పదవిని సొంతం చేసుకుంటున్నారు. ఇది ఏమాత్రం సరికాదు. గద్వాల్ లో కొన్ని ఊర్లలో ఆగడాలను కూడా ఈసీ దృష్టికి తీసుకెళ్లాం. నల్గొండలో బీసీ బిడ్డను నిర్బధించి గెలవాలని చేసిన ప్రయత్నాన్ని కూడా చెప్పామన్నారు. సీఎం మాత్రం తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఇప్పుడు మేము ఇచ్చిన ప్రూఫ్స్ తో కచ్చితంగా ఈసీ అధికారులు చర్య తీసుకోవాల్సిన అవసరముందన్నారు. కాంగ్రెస్ పార్టీ మీటింగ్ పెట్టుకుంటే సరే. కానీ ప్రజాధనంతో ఇలా చేయటం సరికాదన్నారు. ఎన్నికల కోడ్ రాజకీయ పార్టీలు ఎలా ఉల్లంఘిస్తాయన్న దానిపై నేను చాలా స్టడీ చేశానని.. ఈ అంశాన్ని మిగతా ప్రతిపక్షాలు కూడా సీరియస్ గా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఓ పక్క ఓటు చోరీ గురించి కేంద్ర ఎన్నికల సంఘం పట్టించుకోవటం లేదని రాహుల్ గాంధీ గారు అంటారు. కానీ ఇక్కడ కూడా సీఎం కోడ్ ఉల్లంఘన చేస్తున్నారు. దాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం సీరియస్ గా తీసుకోవాలని స్పష్టం చేశారు. మేము ఇచ్చిన ఫిర్యాదు పై రేపు కూడా స్పందించకపోతే మళ్లీ, మళ్లీ రిప్రజెంటేషన్ ఇస్తామని.. అదే విధంగా మీడియా ద్వారా ప్రజలకు ఈ అంశాన్ని జాగృతం చేసే ప్రయత్నం చేస్తూనే ఉంటామని ప్రకటించారు.

# మాటలు వక్రీకరించొద్దు..


(మొదటి పేజీ తరువాయి)

చెప్పు అంటూ డిమాండ్ చేశారు. సాక్ష్యాత్తు సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి కూడా పవన్ కళ్యాణ్ కి ఇలాంటి వార్నింగ్ ఇచ్చాడు. అయితే పవన్ కళ్యాణ్ దీనిపై స్పందిస్తాడా లేదా? , క్షమాపణలు చెప్తాడా లేదా అని అనుకుంటున్న సమయం లో కాసేపటి క్రితమే సోషల్ మీడియా ద్వారా జనసేన పార్టీ నుండి ఒక ప్రకటన విడుదలైంది. అందులో 'రాజోలు నియోజగవర్గం లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా రైతులతో ముచ్చటిస్తూ మాట్లాడిన మాటలను తెలంగాణ మంత్రులు వక్రీకరిస్తూ మాట్లాడుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మంచి సఖ్యత ఉన్న ఈ సమయం లో వాస్తవ మాటలను వక్రీకరించి విబేధాలు సృష్టించకండి' అంటూ ఆ లేఖ లో చెప్పుకొచ్చాడు. పవన్ కళ్యాణ్ అభిమానులు కూడా అసలు తమ అభిమాన నాయకుడు ఏమి మాట్లాడాడో వీడియో ద్వారా తెలిపే ప్రయత్నం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ లోని కొంతమంది నాయకులను ఉద్దేశించి మాట్లాడిన మాటలను, తెలంగాణ ప్రజల గురించి మాట్లాడినట్టుగా వక్రీకరించి చూపించారని, ఇలాంటి నీచమైన రాజకీయాలు ఇకనైనా మానుకోండి అని, తెలంగాణ ప్రభుత్వం పై వ్యతిరేకత వచ్చినప్పుడల్లా జనాల దృష్టిని మరలించేందుకు ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్లే చేయడం కాంగ్రెస్ పార్టీ కి వెన్నతో పెట్టిన విద్య అంటూ మండిపడుతున్నారు పవన్ ఫ్యాన్స్. మాటలను వక్రీకరించవద్దు

# కోకాపేటలో రూ.కోట్ల వర్షం

### మూడో విడత వేలంలో అత్యధిక ధర ఎకరా రూ.131 కోట్లు

### 8 ఎకరాలకు రూ.996 కోట్ల ఆదాయం



హైదరాబాద్: కోకాపేట నియోపొలిస్ లేఅవుట్ కనక వర్షం కురిపిస్తోంది. తాజాగా మూడో విడత నిర్వహించిన వేలంలో ఎకరా రూ.131 కోట్లు పలికింది. బుధవారం ప్లాట్ నంబరు 19లో 4 ఎకరాలకు, 20లో 4.04 ఎకరాలకు వేలం నిర్వహించారు. కనీస ధర ఎకరాకు రూ.99 కోట్లుగా నిర్ణయించారు. ప్లాట్ 19లో ఎకరా రూ.131 కోట్లు పలకగా...ప్లాట్ 20లో ఎకరా రూ.118 కోట్లకు విక్రయించారు. ఈ రెండు ప్లాట్లలో 8 ఎకరాలపై రూ.996 కోట్లకుపైగా ఆదాయం సమకూరింది. ఈ నెల 28న జరిగిన వేలంలో ఎకరా దాదాపు రూ.151 పైనే పలికిన సంగతి తెలిసిందే. ఈ లేఅవుట్‌కు సంబంధించి ఇప్పటివరకు మూడు విడతల్లో జరిగిన వేలంలో మొత్తంగా 27 ఎకరాలను హెచ్‌ఎండీఏ విక్రయించింది. తద్వారా రూ.3,708 కోట్లు వచ్చాయి. ఈ నెల 5న ఇదే లేఅవుట్‌లోని గోల్డెన్ మైల్ సైట్-2లో 1.98 ఎకరాలను వేలం వేయనున్నారు. ఇక్కడ ఎకరా కనీస ధర రూ.70 కోట్లుగా నిర్ణయించారు. వేలంలో రూ.100 కోట్లు దాటుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# కాళేశ్వరం కూలేశ్వరం అయింది

(మొదటి పేజీ తరువాయి)

"ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశాం"
కొత్త రేషన్ కార్డుల పంపిణీ పూర్తి
పేదలకు సన్నబియ్యం పంపిణీ
50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్

**హుస్నాబాద్ అభివృద్ధి - ప్రత్యేక దృష్టి**

"గత పాలకులు హుస్నాబాద్ పేరుతో ప్రచారాలు చేసి, అభివృద్ధి మాత్రం గజ్వేల్-సిద్దిపేట-సిరిసిల్లకే పరిమితం చేశారు. మేం హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయం. ఎన్ని నిధులైనా ఖర్చు చేసి అభివృద్ధి చేస్తాం" అని సీఎం హామీ ఇచ్చారు. "గత పది ఏళ్ల బీఆరెస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇవ్వలేదు. మేము పది ఏళ్లలో 20 లక్షల ఇళ్లు కట్టిస్తాం అని ప్రకటించారు. త్వరలో జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో మంచివారిని ఎన్నుకొని గ్రామాలను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు మరియు భారీసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మళ్లీ సెంటిమెంట



**హైదరాబాద్, డిసెంబర్ 3 (వాయిస్ టుడే):** తెలంగాణ నేతలు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై విరుచుకుపడుతున్నారు. ఆయన క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. ముందుగా బీఆర్ఎస్ నేతలు ఈ డిమాండ్ చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు దానిని కొనసాగిస్తున్నారు. తాజాగా తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పవన్ కళ్యాణ్ పై సంచలన ఆరోపణలు చేశారు. పవన్ క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. లేకుంటే తెలంగాణలో ఆయన సినిమాలను ఆడనివ్వమని.. అనుమతి సైతం నిలిపివేస్తామని హెచ్చరించారు. అసలు పవన్ కళ్యాణ్ కు రాజకీయాలే తెలియని తేల్చేశారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అయితే నిజంగా వెంకట్ రెడ్డి పవన్ కళ్యాణ్ పై కోపంతో ఈ వ్యాఖ్యలు చేశారా? లేకుంటే బి ఆర్ ఎస్ ఈ విషయంలో ముందంజలో ఉందని భావించి చేశారా? అన్నది తెలియాల్సి ఉంది. మొన్నటి అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా ఒక వ్యాఖ్య ఆయన నోటి నుంచి వచ్చింది. అదే ఇంతటి వివాదానికి కారణం అయింది. యధాలపంగా వ్యాఖ్యలు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సముద్ర జలాలు మూలంగా కొబ్బరి తోటలు నాశనం అవుతున్నాయి. పచ్చటి తోటలు సైతం ఖాళీ అయి అంద విహీనంగా కనిపిస్తున్నాయి. స్థానిక రైతుల విన్నపం మేరకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆ తోటలను పరిశీలించారు. ఈ క్రమంలోనే కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రాంతంలో కోనసీమ లాంటి అందమైన ప్రదేశం ఉండకపోవడంతో అక్కడి ప్రజలు ఎప్పుడూ బాధపడుతుంటారని.. ఆ దిష్టి తగిలినట్లు ఉందని అర్థం వచ్చేలా మాట్లాడారు. పవన్ కళ్యాణ్ సానుకూల దృక్పథంతోనే ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ పై ఎటువంటి వ్యతిరేక భావనతో వీటిని చేయలేదు. అయితే బిఆర్ఎస్ నేత జగదీశ్వర్ రెడ్డి అయితే పవన్ కళ్యాణ్ కు బుర్ర లేదు అంటూ సంచలన కామెంట్స్ చేశారు. అటు తర్వాత కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఒంటరిగా పోటీ చేయలేడు కానీ అంటూ వైసిపి ట్యాగ్ లైన్ తో మాట్లాడారు. ఇప్పుడేమో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఏకంగా పవన్ కళ్యాణ్ సినిమాలపైనే మాట్లాడారు. క్షమాపణ చెప్పకపోతే తెలంగాణలో పవన్ కళ్యాణ్ సినిమాలు ఆడనివ్వబోమని హెచ్చరికలు పంపారు. ఆ ముగ్గురు ఎన్నిసార్లు క్షమాపణ చెప్పాలి? అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెబుతారా? అనేది హాట్ టాపిక్ అవుతోంది. ఎందుకంటే పవన్ వ్యతిరేక భావనతో ఆ వ్యాఖ్యలు చేయలేదు. కానీ తెలంగాణ నేతలు మాత్రం దానిని తప్పుపడుతున్నారు. అయితే అదే తెలంగాణకు సీఎం గా వ్యవహరించిన కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్, మేనల్లుడు హరీష్ రావు అయితే ఏపీతోపాటు ఏపీ ప్రజలను, ఇక్కడి నేతలను ఉద్దేశించి కారుకూతలు కోశారు చాలా సందర్భాల్లో. ఈ లెక్కన వారితో ఎన్నిసార్లు క్షమాపణ చెప్పించాలి? అయితే ఇప్పుడు ఏకంగా తెలంగాణ మంత్రి స్పందించడంతో రెండు రాష్ట్రాల మధ్య వివాదం ప్రారంభం కావడం ఖాయం. ఇప్పటివరకు పవన్ కళ్యాణ్ స్పందించలేదు. జనసేన నేతలు సైతం పెద్దగా రియాక్ట్ కావడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో పవన్ కళ్యాణ్ కు కూటమి నేతలు కూడా అనుకున్న స్థాయిలో అండగా నిలబడడం లేదు. స్పందిస్తే సెంటిమెంట్ బయటకు.. కచ్చితంగా ఇప్పుడు ఏపీ నుంచి స్పందిస్తే మాత్రం మళ్లీ సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగించి రాజకీయంగా చలికాచుకోవాలని చూస్తోంది బిఆర్ఎస్ పార్టీ. అందుకే ఎందుకైనా మంచిది అని కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దిగింది. ఈ విషయంలో సెంటిమెంటు అస్త్రాన్ని కెసిఆర్ బయటకు తీస్తే మాత్రం.. అందులో తమ ప్రయోజనం పదిల పరుచుకోవాలని కాంగ్రెస్ భావించింది. అందుకే జగదీశ్వర్ రెడ్డి స్పందించిన తరువాత మాత్రమే ఎమ్మెల్యే తో పాటు మంత్రి స్పందించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలి. అయితే దీనిపై మౌనమే మేలని పవన్ కళ్యాణ్ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పైగా తెలంగాణ సమాజం తప్పు పట్టేలా మాత్రం పవన్ వ్యాఖ్యలు లేవు. ఆ వ్యాఖ్యల్లో ఉన్న ద్వందర్థాలతో రాజకీయం చేయాలని చూసింది బి ఆర్ఎస్. జాగ్రత్త పడింది కాంగ్రెస్. అంతకుమించి ఏమీ కనిపించడం లేదు.

# మోడీతో రేవంత్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని సీఎం ప్రధానికి వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు చెప్పారు. నీతి అయోగ్ సలహాలు సూచనలతో పాటు అన్ని రంగాల నిపుణుల మేథో మథనంతో తయారు చేసిన ఈ విజన్ డాక్యుమెంట్ ను గ్లోబల్ సమ్మిట్ లో ఆవిష్కరించనున్నట్లు సీఎం ప్రధానికి వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్లో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందించాలని సీఎం ప్రధానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణకు తగిన అనుమతులు ఇవ్వాలని కోరారు. మొత్తం 162.5 కిలోమీటర్ల పొడవునా విస్తరించే ప్రతిపాదనలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అందజేసింది. రూ.43,848 వేల కోట్ల అంచనా వ్యయమయ్యే ఈ ప్రాజెక్టును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్గా చేపట్టేందుకు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి కేబినేట్ ఆమోదంతో పాటు ఫైనాన్సియల్ అప్రూవల్ ఇవ్వాలని, దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు వెంట ప్రతిపాదనల్లో ఉన్న రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టును వీలైనంత తొందరగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందించాలని సీఎం ప్రధానికి విజ్ఞప్తి చేశారు. హైరుహైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్ట్ వరకు 12 లేన్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే, హైదరాబాద్ నుంచి బెంగుళూరు హై స్పీడ్ కారిడార్ ను అభివృద్ధి చేసేందుకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ వే నిర్మాణం చేపట్టేలా కేంద్రం ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నిరంతరాయంగా రవాణా సదుపాయం ఉండేలా టైగర్ రిజర్వ్ మీదుగా మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు ఫోర్ లేన్ ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణ ప్రతిపాదనలను ఆమోదించాలని సీఎం ప్రధానికి వినతిపత్రం అందించారు.



**రాహూల్‌తో భేటీ**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి న్యూఢిల్లీలో బిజీబిజీగా ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో వరుస భేటీలు అవుతున్నారు. మొదటగా ఉదయం 11 గంటలకు పార్లమెంట్ లో ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు హాజరుకావాలని ఆహ్వానించారు. హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు హాజరుకావాలని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆహ్వానించారు..పార్లమెంట్ లో కేంద్ర మంత్రిని సీఎం కలిశారు. ఈ సందర్భంగా సమ్మిట్ లో ఆవిష్కరించనున్న విజన్ డాక్యుమెంట్ గురించి కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. సీఎం వెంట ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, కుందూరు రఘువీర్ రెడ్డి, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ కడియం కావ్య, గడ్డం వంశీ కృష్ణ, అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్కు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను ఆహ్వానించారు. పార్లమెంట్‌లో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను, కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను ముఖ్యమంత్రి విడివిడిగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులకు 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్' లక్ష్యాలను వివరించారు. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించి.. ఆహ్వాన పత్రికను అందించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎంపీలు, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ భేటీలో ఉన్నారు.

# సెకండ్ కోసం కమలం కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీని బూత్ లెవల్‌కు తీసుకెళ్లగలుగుతామని..అందుకోసం సర్పంచ్ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలని సూచించారట. తెలంగాణలో బీజేపీకి ఎనిమిది మంది లోక్‌సభ, ఇద్దరు రాజ్యసభ సభ్యులు, ఏడుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీల్లో బీజేపీ వాటా అంతంత మాత్రమే. ఇప్పటికీ ఆ పార్టీకి సంస్థాగత నిర్మాణం అంత స్ట్రాంగ్‌గా లేదు. అయినా మోదీ వేవ్..బీఆర్ఎస్ క్యాడర్ ఓటమి నైరాశ్యంతో లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చాయన్న చర్చ ఉంది. అయితే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడినప్పటి నుంచి కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయమని..రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని చెప్పుకుంటున్నారు కమలనాథులు. కాంగ్రెస్‌కు ఆల్టర్నేట్ బీజేపీ అని ప్రూవ్ చేసుకోవాలంటే సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. మాములుగా అయితే లోకల్ బాడీ ఎన్నికల ఫలితాలు అధికార పార్టీకి అనుకూలంగా వస్తుంటాయ్. అయినప్పటికీ బీజేపీ ఈ స్థానిక ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందట. అధికార కాంగ్రెస్‌కు ఆల్టర్నేట్ తామేనని చెప్పుకోవాలంటే కనీసం సెకండ్ ప్లేస్‌లో అయినా నిలవాలని భావిస్తున్నారట బీజేపీ లీడర్లు. సర్పంచ్ ఎన్నికలు పార్టీ గుర్తుల మీద జరగనప్పటికీ అన్ని సర్పంచ్ స్థానాల్లో బీజేపీ మద్దతుదారులను నిలబెట్టాలని అనుకుంటున్నారట. అంతే కాకుండా బీఆర్ఎస్‌ను ఓవర్ కమ్ చేసి రెండో ప్లేస్‌లో నిలవడం ద్వారా వచ్చే ఎన్నికల్లో విజయం తమదేనని చెప్పుకొవాలనుకుంటున్నారట. సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ఇప్పటికే బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు వారివారి నియోజకవర్గాల్లో కార్యాచరణను అమలు చేస్తున్నారట. ఇందులో భాగంగానే కేంద్రమంత్రి బండి సంజయ్ బీజేపీ మద్దతుదారులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే పది లక్షల నజరానా ప్రకటించారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు నియోజకవర్గాల్లోనే తిష్టవేసి పార్టీకి పట్టున్న దగ్గర గెలుపు గుర్రాలను బరిలోకి దింపుతున్నారట. ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, పాల్వాయి హరీష్‌బాబు వంటి నేతలు తమ నియోజకవర్గాల్లో మెజారిటీ సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారట. ఎంపీలు, ఎమ్మెల్యేలు లేని దగ్గర స్వయంగా పార్టీనే రంగంలోకి దిగి అభ్యర్థులను నిలబెట్టడం, అభ్యర్థులు లేని దగ్గర బరిలో ఉన్న స్థానిక లీడర్లకు పార్టీ మద్దతు ఇవ్వడానికి రెడీగా ఉన్నారట. బీఎల్ సంతోష్ చేసిన దిశానిర్దేశం ప్రకారం సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను వెనక్కి నెట్టి రెండో స్థానంలో నిలవాలని పట్టుదలతో పనిచేస్తున్నారట. మరి కమలనాథుల కసరత్తు ఎంతవరకు వర్కౌట్ అవుతుందో.? ఏ మేరకు సత్తా చాటుతారో..వేచి చూడాలి.

# సైబర్ నేరాల అవగాహన కార్యక్రమం

**ఆన్ లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి.**

**పీర్జాదిగూడ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో అవేర్నెస్ ప్రోగ్రాం.**

**మేడిపల్లి సీఐ ఆర్. గోవిందా రెడ్డి.**

వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 03 మేడిపల్లి : తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఉత్తర్వుల మేరకు, 03 న ఉదయం 11:30 గంటలకు, మెడిపల్లి పోలీసులు శ్రీ చైతన్య జూనియర్ గర్ల్స్ కళాశాల, పీర్జాదిగూడ లో సుమారు 800 మంది విద్యార్థినులకు సైబర్ నేరాల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరు వారాల కార్యక్రమంలో మొదటి వారంలో 'సైబర్ సారధి' అనే థీమ్‌తో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు ఆన్‌లైన్ మోసాలు, సైబర్ భద్రత, మరియు మోసాలు జరిగిన వెంటనే తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించబడింది.

ముఖ్యంగా: 1930 సైబర్ హెల్ప్‌లైన్ ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు జరిగితే వెంటనే 1930 కు కాల్ చేయడం అత్యంత అవసరం. వెంటనే ఇచ్చే సమాచారం ద్వారా పోలీసులు మరియు బ్యాంకులు మోసపోయిన మొత్తం ఫ్రీజ్ చేసే అవకాశం ఉంటుంది.

**గోల్డెన్ అవర్ రిపోర్టింగ్:**

సైబర్ మోసం జరిగిన మొదటి ఒక గంట అత్యంత కీలకం. ఈ సమయంలో రిపోర్ట్ చేస్తే డబ్బు తిరిగి పొందే




అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

**పుట్ ఆన్ హోల్డ్ అవకాశం**

వెంటనే 1930 లేదా సైబర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేస్తే, సంబంధిత ఖాతాపై పుట్ ఆన్ హోల్డ్ అవకాశం ఉంటుంది, తద్వారా మోసగాళ్లు డబ్బు ఉపసంహరణ చేయకుండా తక్షణమే అడ్డుకుంటారు.

**రోజు వచ్చే కాల్స్ సంఖ్య:**

ప్రతిరోజూ యూపీఐ, సోషల్ మీడియా, ఉద్యోగాలు, పెట్టుబడులు, ఓటీపీ, కస్టమర్ కేర్ మోసాలు వంటి అనేక ఫిర్యాదులు పెద్ద ఎత్తున 1930 హెల్ప్‌లైన్‌కు వస్తున్నాయి.

**రోజువారీ నష్టాలు:**

ప్రజలు ప్రతిరోజూ కోట్ల రూపాయల మేరకు సైబర్ మోసాలకు గురవుతున్నారని, అవగాహనతో తక్షణ ఫిర్యాదు చేస్తే ఈ నష్టాలను తగ్గించవచ్చని వివరించారు.

**AI చాట్‌బాట్ ద్వారా వేగవంతమైన రిపోర్టింగ్:**

సైబర్ సారధి"లో భాగంగా, త్వరితగతిన మార్గదర్శకత్వం అందించడానికి, ఫిర్యాదులను వాయిదా లేకుండా నమోదు చేయడానికి, గోల్డెన్ అవర్ రిపోర్టింగ్ పెంచడానికి తెలంగాణ పోలీసులు AI ఆధారిత సైబర్ సహాయక చాట్‌బాట్ ను ప్రవేశపెట్టారు. ఇది రిపోర్టింగ్ సమయాన్ని గణనీయంగా తగ్గించగలదని వివరించారు. చివరగా, మెడిపల్లి పోలీసులు మరియు సైబర్ క్రైమ్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థినులను ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పదమైన సైబర్ కార్యకలాపాలను వెంటనే రిపోర్ట్ చేయాలని, మరియు తమ కుటుంబ సభ్యులు%-%స్నేహితులకు కూడా ఇదే అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

## నకిలీ పట్టాలతో పార్కు స్థలం కబ్జా..

**సదరు నిర్మాణాలను కూల్చి వేయాలని హైడ్రాకు లేఖ రాసిన శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్..**



శేరిలింగంపల్లి, డిసెంబర్ 2(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి సర్కిల్ 20 పరిధిలోని గచ్చిబౌలి అంజయ్యనగర్ లో నకిలీ పట్టాలు సృష్టించి పార్క్ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన ఉదంతంలో సదరు నిర్మాణాల కూల్చివేతకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... శేరిలింగంపల్లి మండల పరిధిలోని గచ్చిబౌలి సర్వే నెంబరు 134,136లలో అంజయ్య నగర్ బస్తి లేఅవుట్ వేశారు. కాలనీలో పార్కుకోసం కొంత స్థలాన్ని కేటాయించగా, సదరు స్థలంలో కొంతకాలం క్రితం అక్రమ నిర్మాణాలు పుట్టుకు వచ్చాయి. ఈ విషయమై 'జనం కోసం' స్వచ్ఛంద సంస్థ శేరిలింగంపల్లి సర్కిల్, జోనల్ కార్యాలయంలో, గ్రేటర్ జిహెచ్ఎంసి కార్యాలయాల్లో పలుమార్లు ఫిర్యాదు చేసింది. ఈ విషయమై సమగ్ర విచారణ చేపట్టిన జిహెచ్ఎంసి అధికారులు పార్కు స్థలంలో నిర్మాణంలో ఉన్న భవనాలకు జిహెచ్ఎంసి అనుమతులు ఉన్నాయని గుర్తించి, అనుమతులు ఏవిధంగా మంజూరు చేశారనే విషయమై ఆరా తీశారు. శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు మంజూరు చేసినట్లుగా సమర్పించిన పట్టా సర్టిఫికెట్ల ఆధారంగా అనుమతులు మంజూరు చేసినట్లు గుర్తించారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులకు లేఖ రాయగా సదరు పట్టాలను తమ కార్యాలయం జారీ చేయలేదని వివరణ వచ్చింది. నకిలీ పట్టాలతోనే సదరు నిర్మాణాల పుట్టుకు వచ్చాయని గుర్తించి శేరిలింగంపల్లి సర్కిల్ ఉప కమిషనర్ హైడ్రా అధికారులకు లేఖ రాశారు. లేఖ ఆధారంగా హైడ్రా అధికారులు త్వరలోనే అక్రమ నిర్మాణాలకు కూల్చివేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది.


GREATER HYDERABAD MUNICIPAL CORPORATION



## నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో బంగారం దొంగతనం

**ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు.. నిందితుడు అరెస్ట్**

**మియాపూర్ పోలీసుల పనితీరు భేష్**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 3 (వాయిస్ టుడే): నగరంలో గొలుసు దొంగల ఆగడాలు తగ్గడం లేదు. దొంగతనానికి అనుకూలంగా ఉన్న ప్రదేశంలో మహిళలు ఆభరణాలు ధరించి కనిపిస్తే చాలు ద్విచక్ర వాహనంపై వచ్చి మెడలోని గొలుసులు లాక్కెళ్తున్నారు. తాజాగా సైబరాబాద్ కమిషనరేట్ లోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ధ్యాన మారుతి మందిరం వద్ద దొంగతనం జరిగింది. మయూరి నగర్ కాలనీకి చెందిన బంగారు అమూల్య (35) అనే మహిళా 40 గ్రాముల బంగారు గొలుసును గత శనివారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి లాక్కుని ఉడాయించాడు. అమూల్య తన ఇంటి నుండి పనిచేసే చోటికి నడుచుకుంటూ వెళుతుండగా ద్విచక్రవాహనంపై వచ్చిన దొంగ ఆమె మెడలో గొలుసును, చున్నితో సహా లాక్కుని పరారయ్యాడు. అమూల్య ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేపట్టగా, బుధవారం ఎట్టకేలకు నిందితుడిని మియాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నేరం ఒప్పుకున్న నిందితుడు భువనగిరి జిల్లా, అమ్మనబోలు గ్రామానికి చెందిన బీసా సతీష్ కుమార్ (32) గా గుర్తించారు. క్యాబ్ డ్రైవర్ గా పనిచేస్తూ, ఉప్పల్ లోని బ్రహ్మపురి కాలనీలో నివాసముంటున్న సతీష్ జల్సాలకు అలవాటు పడి గొలుసు దొంగగా మారాడు. సతీష్ పై ప్రస్తుతం మూడు కమిషనరేట్లల్లో నాలుగు కేసులు ఉన్నాయి. హైదరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో మూడు దొంగతనాలలు చేసినందుకు గాను జైలు శిక్ష అనుభవించిన, తీరు మార్చుకోకుండా తాజాగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గొలుసు దొంగలించి మళ్లీ పట్టుబడ్డాడు. సతీష్ పై కేసు నమోదు చేసి అతని వద్ద నుండి 40 గ్రాముల బంగారపు పుస్తెల తాడు, ద్విచక్ర వాహనం, హెల్మెట్, మొబైల్ ఫోన్ మరియు ముత్తూట్ ఫైనాన్స్ రసీదులు స్వాధీన పరుచుకుని జైలుకు తరలించారు.

# ఏండ్లు గడిచిన ఎక్కడి సమస్యలు అక్కడే

**కొత్త అక్రిడిటేషన్ జారీ లేదు**

**పెండింగ్ బిల్లులకు మోక్షం లేదు**

**బుల్లెట్ బైక్ ర్యాలీగా మహా ధర్నాకు తరలిన జర్నలిస్టులు**



ఎల్బీనగర్ డిసెంబర్ 3 (వాయిస్ టుడే ) : జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకు బుధవారం చేపట్టిన మహా ధర్నాను పురస్కరించుకొని కొత్తపేట ఎల్ పిటి మార్కెట్ నుంచి సమాచార శాఖ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ జరిగింది. బైక్ ర్యాలీని ఐజే యూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దాస్ మాతంగి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యల సాధన కోసం బుధవారం హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయం వద్ద చేపట్టిన మహా ధర్నాను విజయవంతం చేయడానికి గాను ఉదయ%శీ% కొత్తపేట ఎల్ పిటి మార్కెట్ వద్ద జర్నలిస్ట్ ల బైక్ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులను అణగదొక్కడానికి పాలక ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని, వారి ప్రయత్నాలు అడ్డుకునేలా ఈ మహా ధర్నా చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టు విధి నిర్వహణలో అనేక ఇబ్బందులు, ఆర్థికపరమైన ఎదుర్కొంటున్న వారి సమస్య ల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంకు పలుమార్లు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. రెండు సంవత్సరాల అయినప్పటికీ ప్రభుత్వ%శీ% నుంచే స్పందన లేకపోవడంతో మహాధర్నా చేపట్టినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు అక్రిడేషన్లు కొత్తవి ఇవ్వటం లేదని, నిబంధనలు... కమిటీలు పేర్లతో కాలయాపన చేస్తున్నారని పొడిగింపులతోనే కాలం నడుస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విధి నిర్వహణలో పలువురు జర్నలిస్టులో రోడ్డు ప్రమాదాలకు గురి అయ్యి, బలమైన గాయాలకు గురి అవ్వడం, మరణాలు చెందుతున్నారని, వారికి ఉపయోగపడే హెల్త్ కార్డుల పంపిణీ విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన నిర్ణయం ప్రకటించడం లేదని విమర్శించారు. పూర్తిగా జర్నలిజం మీదే జీవనం సాగించే జర్నలిస్టులకు ఇప్పటికీ సొంత గృహలు లేవని వారిని ఆదుకోవడానికి పక్కా ఇంటి స్థలాలు, గృహాలు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. చిన్న, మధ్య తరహా పత్రికలకు ఇవ్వాల్సిన బిల్లులు రెండు సంవత్సరాల నుంచి మంజూరు కావటం లేదని, ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉన్నాయని ఆ బిల్లులు కూడా మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సీనియర్ జర్నలిస్టు కోటగిరి దేవాదినం షేక్ అహ్మద్ అలీ గ కొమరాజు శ్రీనివాసులు వెనమల రమేష్ బాబు సోమవరపు యాదయ్య సుభాష్ రెడ్డి ఎండి మక్సుద్ తాడిచెట్టు శ్రీనివాస్ కోటగిరి చంద్రశేఖర్ చిట్యాల శ్రీనివాసరావు పేర్ల వెంకటయ్య సంధ్యాల విద్యాసాగర్ నాగరాజు ఏ ఎన్ చారి ప్రవీణ్ సయ్యద్ పాషా వేముల వెంకటేశ్వర్లు వనమాల రాజు కారింగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## అందరికీ అందుబాటులో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 3( వాయిస్ టుడే): పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్నామన్నారు.



## అయ్యప్ప స్వామి మహా పడి పూజాలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 3(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని రామాలయం ఆలయంలో శ్రీ బర్మా వెంకటేష్ మరియు అయ్యప్ప స్వాములు వారు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ .. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతల దేవేందర్, తాజా మాజీ కౌన్సిలర్ డప్పు కిరణ్, దుండిగల్ మునిసిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, నాయకులు యాదగిరి, మంత్రి రఘునాథ్, రాకేష్, బర్మా రాజు, నాగరాజు, మహేష్ యాదవ్, పవన్ యాదవ్, సుదర్శన్, శేఖర్ యాదవ్, చరణ్, మరియు స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు..



## హిందూ భావాలను రక్షిస్తూ - నిరసన మరియు దిష్టిబొమ్మ దహనం

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 3( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ పరిధిలోని గాంధీ విగ్రహం వద్ద, డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు నేతృత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవి దేవతలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. నిరసన కార్యక్రమంలో, దేవి దేవతలను అవమానించే వ్యాఖ్యలు హిందూ సమాజం మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని గుర్తుచేసి, ప్రభుత్వం వైఖరిపై ఆందోళన వ్యక్తం చేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో జాన్సీ, సతీష్ చక్రవర్తి, అరవింద్, సతీష్, ఎశ్వంత్, సంజీవ్ రెడ్డి, నాగమణి, సతీష్ రంగంపేట్, ప్రసాద్ శర్మ, పాపయ్య దొర,రవీందర్ రెడ్డి,వెంకు,అంజయ్య, వీరేశం, శ్రవణ్ బోస్, సోనీ, శ్రీకాంత్, మహేష్, మూర్తి, దత్తు, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



## కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్**

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 3( వాయిస్ టుడే): 131- కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వెంకటేశ్వర నగర్ అభివృద్ధిలో నూతన సంక్షేమ సంఘం సభ్యులు భాగస్వామ్యులై ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండి కాలనీ అభివృద్ధికై కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు నాగదీప్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మనోహర్ ముదిరాజ్, కోశాధికారి జ్ఞానేశ్వర్ గౌడ్, సలహాదారులు చంద్ర గౌడ్, సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జీ.రాజేశ్వర్ సింగ్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి ఆంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గాయత్రి నగర్ & శ్రీరామ్ నగర్ కాలనీలో ప్రజా సమస్యల పరిశీలన

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 3(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్‌లో రోడ్డు మరియు డ్రైనేజీ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని కాలనీ వాసులు తెలియజేయడంతో, వారితో కలిసి కాలనీ అంతటా పర్యటించి సమస్యలు ప్రత్యక్షంగా పరిశీలించి, వీటిని పరిష్కరించమని సంబంధిత అధికారులను కోరి. అదేవిధంగా, శ్రీరామ్ నగర్ కాలనీ లో నూతనంగా శాంక్షన్ అయి నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులను కాలనీ వాసులతో కలిసి పరిశీలించాము. పర్యటన సమయంలో కాలనీ వాసులు స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని కోరిన నేపథ్యంలో, స్ట్రీట్ లైట్స్ సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో సంజీవ్ రెడ్డి, పాపయ్య దొర, నిఖిల్ రాజ్, శ్రవణ్, ఆంజనేయులు, సత్యనారాయణ, మురళి రాజ్, నాగార్జున, కిరణ్ కుమార్, చంద్రశేఖర్, రమేష్, రజనీకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సంతోష్, ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి, మహేష్, వెంకటేశ్వర్ రావు, రవీందర్, సాయి కృష్ణ, రాజశేఖర్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ జానపద ఉత్సవాల పోస్టర్ను ఆవిష్కరించిన డాక్టర్ నీలిమ

హైదరాబాద్ 3 డిసెంబర్( వాయిస్ టుడే) : ప్రజానాట్యమండలి రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా జరగనున్న తెలంగాణ జానపద ఉత్సవాల పోస్టర్ను ఆవిష్కరించిన డాక్టర్ నీలిమ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లు ప్రజానాట్యమండలి నగర ఉపాధ్యక్షులు బి.ఆర్ నాయుడు, బి క్రాంతి ,రాష్ట్ర కమిటీ సభ్యులు రాము మహాసభల ఆహ్వాన సంఘం జనరల్ సెక్రెటరీ ఎం మారన్న.



## కనీస వసతులు లేని ప్రభుత్వ ప్రాథమిక ఉప కేంద్రం

### జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి, డిసెంబర్ 3(వాయిస్ టుడే): కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ 3వ ఫేస్ లోని గవర్నమెంట్ హాస్పిటల్ ప్రాథమిక ఉప కేంద్రాన్ని కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ జనసైనికుల తో కలిసి సందర్శించారు. హెల్త్ అసిస్టెంట్ , సిబ్బంది మరియు పిల్లల టీకాలు వేయించుటకు వచ్చిన తల్లితండ్రులతో మాటలాడి పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ హౌసింగ్ బోర్డు కాలనీలో గల ఏకైక చంటి పిల్లలకు టీకాలు వేసే హాస్పిటల్ పరిసరాలు చెత్త ,దోమలతో కూడి అపరిశుభ్రంగా ఉందని, తల్లితండ్రులు కూర్చవటాని కుర్చీలు , షెడ్ లేవని, అధికంగా గల సిబ్బంది, అధికం గా వచ్చే తల్లితండ్రులకు కనీసం టాయిలేట్ సౌకర్యాలు కూడ లేకపోవడం వలన ఇబందులు పడుతున్నారని, హాస్పిటల్ వునచోట బోర్డ్ కూడా పెట్టని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉందని , సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుని ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, సలాది శంకర్,దాసరి వెంకట్, సుంకర సాయి, బావిశెట్టి గోపి, బండారి రమేష్, పులగం సుబ్బు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ దిష్టి బొమ్మ దహనం

### బీజేవైఎం జిల్లా కార్యదర్శి క్రాంతి కుమార్

కూకట్ పల్లి, డిసెంబర్ 3(వాయిస్ టుడే): భారతీ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద హిందూ దేవతలపై అనుచిత వాక్యలు చేస్తూ, హేళనగా మాట్లాడిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేవైఎం జిల్లా కార్యదర్శి క్రాంతి కుమార్ మంగళవారం దిష్టి బొమ్మను తగులబెట్టారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి క్రాంతి కుమార్ తో పాటు రహమత్ నగర్ డివిజన్ ఎస్టీ మోర్చా ప్రెసిడెంట్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించక పోతే పోరాటం తీవ్రతరం చేస్తాం..

### చలో హైదరాబాద్‌కు రంగారెడ్డి జిల్లా నుండి భారీగా తరలిన జర్నలిస్టులు

### వందాలాదిగా తరలి వచ్చి విజయవంతం చేసిన జర్నలిస్టులకు ధన్యవాదములు.కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, సలీమ్, సత్యనారాయణ.




శేరిలింగంపల్లి, డిసెంబర్ 3(వాయిస్ టుడే): ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉద్యమిస్తామని రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీం పాషా, కార్యదర్శిసత్యనారాయణ లు అన్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మహాధర్నా గ్రాండ్ సక్సెస్ అయిందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా వందలాది మంది జర్నలిస్టులు హాజరయ్యారు.రంగారెడ్డి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివచ్చి ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణ తదితరుల ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి, చేవెళ్ల, షాద్ నగర్, ఎల్బీనగర్ మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం అని ఇన్నాళ్లు వేచి చూసామని సమస్యలు పరిష్కరించకపోతే పోరుబాటనే ఎంచుకుంటామన్నారు. నూతనంగా జర్నలిస్టులకు అక్రీడేషన్లు, హెల్త్ కార్డులు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, వృత్తి కమిటీలు నియమించాలని చిన్న మధ్యతరగతి పత్రికలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**జర్నలిస్టుల నినాదాలతో దద్దరిల్లిన నగరం..**

జర్నలిస్ట్ నినాదాలతో హైదరాబాద్ మహా నగరం దద్దరిల్లింది. సమస్యల పరిష్కారం కోరుతూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ పిలుపుకు మంచి స్పందన వచ్చింది. రంగారెడ్డి జిల్లా నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు నియోజకవర్గాల నుండి భారీ సంఖ్యలో ర్యాలీగా తరలివచ్చారు. జిల్లా తో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ కార్ల ర్యాలీతో మాసబ్ ట్యాంక్ లోని సమాచార కమిషనర్ కార్యాలయానికి చేరుకున్నారు...ఈ సందర్భంగా పెద్ద ఎత్తున జర్నలిస్టులకు వారు ధన్యవాదములు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా సానుకుల నిర్ణయం తీసుకుంటుందన్న ఆశభావం వ్యక్తం చేశారు.

## నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

### రాష్ట్ర ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ



సికింద్రాబాద్, డిసెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీలో గత 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి బహిరంగ లేఖను రాశారు. ఈ మేరకు బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తమను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి పదేళ్లు కాలయాపన చేసే మోసం చేసిందన్నారు. ఓయూలో పనిచేస్తున్న 1117 మంది కాంట్రాక్టు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఓయూకు రానున్నట్లు వస్తున్న వార్తల పట్ల హార్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కాంట్రాక్టు ఉద్యోగుల తరఫున ఘన స్వాగతం పలుకుతున్నట్లు చెప్పారు. ఎటువంటి భద్రత, బెనిఫిట్స్ లేకుండా ఎన్నో ఏళ్లుగా ఓయూలో పనిచేస్తున్నామని తెలిపారు. చాలీచాలని వేతనాలతో తమ కుటుంబాలను నెట్టుకొస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చినప్పుడు తమను రెగ్యులరైజ్ చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో తమను మోసం చేయకుండా, తమను క్రమబద్ధీకరించి తమ కుటుంబాల జీవితాల్లో వెలుగు నింపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు యారాల రాజేష్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఏ అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, కన్వీనర్ డాక్టర్ వీరేశం, కో కన్వీనర్ సి.శ్రీనివాస్ లతో పాటు గా పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.

## మూగబాలుడిపై వీధికుక్కల దాడి ఘటనపై సీఎం సీరియస్

### వీధికుక్కల కట్టడికి తక్షణమే చర్యలు తీసుకోవాలనీ ఆదేశం





సికింద్రాబాద్, డిసెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): హయత్ నగర్ లోని మన్సూరాబాద్‌లో మూగ బాలుడు ప్రేమ్‌చంద్ (చింటు) పై మంగళవారం నాడు వీధి కుక్కలు దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీలో ఉన్న ఆయన బుధవారం ఉదయం పేపర్లలో ఈ ఘటన వార్త చూసి చలించిపోయారు. బాలుడి పరిస్థితిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సీఎంఓ అధికారులతో మాట్లాడి బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. బాలుడు ప్రేమ్‌చంద్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాలుడికి అవసరమైన తక్షణ సాయం అందించాలని, ఆసుపత్రికి వెళ్లి బాలుడిని పరామర్శించడంతో పాటు కుటుంబ సభ్యులను కలిసి వారి బాగోగులు తెలుసుకోవాలని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశించారు. తక్షణం వీధి కుక్కల కట్టడికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. కాగా, ఎల్బీనగర్ మన్సూరాబాద్ సమీపంలోని శివగంగ కాలనీలో 15 నుంచి 20 వీధి కుక్కలు ఒకేసారి దాడి చేయడంతో మూగ బాలుడు ప్రేమ్‌చంద్ తీవ్రగాయాలతో ఆసుపత్రి పాలయ్యాడు. ప్రకాశం జిల్లాకు చెందిన సీహెచ్ తిరుపతిరావు, చంద్రకళ దంపతులు మన్సూరాబాద్ సమీపంలోని కాలనీలో ఉంటున్నారు. వీరి కుమారుడు ప్రేమ్‌చంద్ (చింటు) పుట్టుకతో మూగవాడు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ఇంటి నుంచి వీధిలోకి వెళ్లినప్పుడు ఒక్కసారిగా కుక్కలు తరుముతూ అతడిపై దాడి చేశాయి. దుస్తులు కొరికేసి మరీ కరిచాయి. గమనించిన ఓ స్థానికుడు కర్రతో కుక్కలను అదిలించి 108కు సమాచారం ఇచ్చారు. తొలుత నల్లకుంటలోని ఫీవర్ ఆసుపత్రికి, వైద్యుల సూచనతో నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అత్యవసర వార్డులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనలో బాలుడి చెవి తెగింది. తల, నడుము, వీపు భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందూ దేవతలను అవమానించేలా ఉన్నాయి

### మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్



కూకట్ పల్లి, డిసెంబర్ 3(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ పీఆర్ నగర్ చౌరస్తా వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణల నేపథ్యంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ నాయకత్వం వహించారు. కార్యక్రమంలో మాట్లాడిన మహేందర్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల సందర్భంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు హిందూ సమాజాన్ని తీవ్రంగా బాధించాయని ఆరోపించారు.“ఉపఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు హిందూ ఆరాధ్య దేవతలను అవమానించేలా ఉన్నాయని భావిస్తున్నామన్నారు. ఎంఐఎం నాయకులు అసదుద్దీన్, అక్బరుద్దీన్ ఓవైసీలు మాట్లాడే రీతిలోనే ముఖ్యమంత్రి కూడా హిందూ భావాలను దెబ్బతీసేలా వ్యవహరించారని అభిప్రాయపడ్డారు. అనంతరం మహేందర్ మరింతగా మాట్లాడుతూశ“ఎన్నికల సమయంలో హిందూ దేవాలయాలు, సంప్రదాయాలు, ఆచారాలు ప్రస్తావిస్తూ హిందూ ఓటును కోరిన కాంగ్రెస్ నాయకత్వం, నేడు అదే దేవతలను అవహేళన చేయడం బాధాకరం. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తమ ‘సంస్కారాన్ని ప్రతిబింబిస్తున్నాయని, హిందూ సమాజం భావిస్తోందని వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయన్నారు. అదేవిధంగా “ముఖ్యమంత్రి ప్రజల మనోభావాలను గౌరవించి, హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని మా డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతి%-%భద్రతలు కాపాడేందుకు కూడా ఇది అవసరన్నారు. ఈ నేపథ్యంలో బాధపడుతున్న హిందూ సమాజం క్రమేణా ఏకతాటిపైకి వస్తోందని, అందువల్ల ప్రభుత్వ వ్యవస్థలే అపోహలకు తావివ్వకుండా, ఉద్రిక్తతలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కూడా ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల మతపరమైన భావనలు గౌరవించడం ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్యమని వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ర?? గౌడ్, డివిజన్ ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, డి. శ్రీనివాస్, హేమలత, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు లింగా, మాజీ డివిజన్ అధ్యక్షులు పిట్ల మనోహర్, సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, నాగరాజు, భాస్కర్, నర్సింగ్, శోభ రాజాన్, ఎల్లేందర్ రెడ్డి, వాసవి, ఉమా, శ్రీకాంత్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# డెడ్ బాడీ మిస్టరీని ఛేదించిన ఓయూ పోలీసులు

## ముగ్గురు నిందితుల అరెస్టు




సికింద్రాబాద్, డిసెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): తార్నాక డివిజన్ పరిధిలోని ఎర్రకుంట చెరువు వద్ద కలకలం రేపిన డెడ్ బాడీ మిస్టరీని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు చేధించారు. హత్య చేసిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన రాడు, ఒక కత్తి, శవాన్ని తరలించేందుకు ఉపయోగించిన బొలెరో వాహనంతో పాటు రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈస్ట్ జోన్ డిసిపి డాక్టర్ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నరసయ్య, ఓయూ ఏసిపి జగన్, సిఐ అప్పల నాయుడు, డిఐ రవికుమార్ తో కలిసి వివరాలను వెల్లడించారు.

సికింద్రాబాద్ చిలకలగూడలో నివాసముండే షేక్ గౌస్ (43) రాంనగర్ ఫిష్ మార్కెట్లో చేపల వ్యాపారం చేస్తుంటాడు. అదే చిలకలగూడ ప్రాంతానికి చెందిన సయ్యద్ షోయబ్(32) కారు డ్రైవర్ గా పని చేస్తున్నాడు. వీరు ఇద్దరు కలిసి నగరంలోని వివిధ ప్రాంతాలలో చేపలు సరఫరా చేస్తుంటారు. అయితే తమ వ్యాపారంలో తీవ్ర నష్టాలు రావడంతో పాటు కుటుంబ సమస్యలు అధికమయ్యాయి. ఇదే క్రమంలో వీరికి దూల్పేట్ కు చెందిన మాగుసింగ్ (58) తో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో మాగుసింగ్ తన బ్లాక్ మ్యాజిక్ ద్వారా మీ వ్యాపారంలో లాభాలు వచ్చేలా చేస్తానని, మీ కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలు కూడా చక్కదిస్తానని నమ్మబలికాడు. మాగుసింగ్ మాటలు నమ్మిన షేక్ గౌస్, సయ్యద్ షోయాబ్ ఆయనతో బ్లాక్ మ్యాజిక్ చేయించుకునేందుకు అంగీకరించి అతను అడిగిన వెంటనే డబ్బులు ఇస్తూ పోయారు. ఇలా మాగు సింగ్ వారి నుంచి సుమారు రూ. 15 లక్షలు వసూలు చేశాడు. అయితే బ్లాక్ మ్యాజిక్ ద్వారా తమకు తమ వ్యాపారంలో లాభాలు రాకపోగా తీవ్రంగా నష్టాలు వచ్చాయి. బ్లాక్ మ్యాజిక్ వల్ల తమకు ఎలాంటి లాభం జరగకపోవడంతో వారు మాగు సింగ్ ను కలిసి నిలదీశారు. దీంతో అతడు మరిన్ని డబ్బులు ఇవ్వాలని లేకుంటే మీకు బ్లాక్ మ్యాజిక్ చేసి మరింత నష్టం కలిగిస్తానని బెదిరించాడు. దీంతోపాటు షేక్ గౌస్ భార్యకు వేరే వాళ్ళతో అక్రమ సంబంధాలు ఉన్నాయని పుకార్లు పుట్టించాడు. ఇదిలా ఉండగా సయ్యద్ షోయాబ్ కూతురు కూడా అనారోగ్యంతో చనిపోయింది. తన కూతురు మాగుసింగ్ బ్లాక్ మ్యాజిక్ చేయడం వల్ల చనిపోయిందని అనుమానం పెంచుకున్నాడు. దీంతో ఇద్దరు కలిసి మాగూసింగ్ ను చంపేయాలని నిర్ణయించుకున్నారు. తమ ప్లాన్ లో భాగంగా సయ్యద్ షోయబ్ ఈనెల 1న దూల్పేట వెళ్ళి మాగు సింగ్ ను కలిసి బ్లాక్ మ్యాజిక్ చేయాలని అతన్ని తన హోండా యాక్టివా వాహనంపై చిలకలగూడకు తీసుకొచ్చాడు. మాగు సింగ్ రాగానే సయ్యద్ గౌస్ అతని తలపై ఇనుపరాడ్డు తో గట్టిగా కొట్టాడు. దీంతో అతడు తీవ్ర రక్తస్రావంతో కింద పడిపోయాడు. వెంటనే మాగు సింగ్ ను అప్పటికే సిద్ధం చేసి పెట్టిన జైలో వాహనంలో వీరిద్దరితోపాటు చినుకులు కూడా ప్రాంతానికి చెందిన మమ్మద్ (20) కలిసి కార్ లో ఎక్కించుకుని తార్నాక ఎర్రకుంట చెరువు ప్రాంతానికి వచ్చారు. క్రమంలోని షేక్ గౌస్ తన వద్ద ఉన్న కత్తితో మాగుసింగ్ గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం డెడ్ బాడీని నగర శివారులోని నిర్జీవ ప్రాంతంలో పడేసేందుకు ప్రయత్నించగా రోడ్డుపై తీవ్రమైన ట్రాఫిక్ ఉండటంతో భయపడి తిరిగి వెనక్కు వచ్చి డెడ్ బాడీని తార్నాక పరిధిలోని ఎర్రకుంట చెరువు వద్ద గల చెత్త కుప్పలో పడేసి పారిపోయారు. స్థానికుల సమాచారంతో డెడ్ బాడీని గాంధీ మార్చి తరలించిన పోలీసులు మృతుడి వద్ద లభించిన సెల్ ఫోన్ ఆధారంగా అతడు దూల్పేట్ కి చెందిన మాగు సింగు గా గుర్తించి దర్యాప్తు చేపట్టారు. ఆ మార్గంలో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించిన పోలీసులు మాగుసింగ్ ను హత్య చేసిన షేక్ గౌస్, అతని అల్లుడు సయ్యద్ సోయాబ్ , వాహనంలో డెడ్ బాడీని తరలించేందుకు సహకరించిన మహమ్మద్ ఇలియాస్ ను పోలీసులు అరెస్టు చేశారు. కాగా నిందితుడు షేక్ గౌస్ పై బంజారాహిల్స్ మైలార్ దేవరపల్లి స్టేషన్ లలో చోరీ కేసులు ఉన్నట్లు తెలిపారు మూఢనమ్మకాలను నమ్మకూడదని, ఎవరైనా బ్లాక్ మ్యాజిక్ వంటి మాటలతో మోసాలు చేసే వారు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.



## సమస్యల పరిష్కారానికై రిజిస్టార్, ఓఎస్డీలకు వినతిపత్రం...

### ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి

సికింద్రాబాద్, డిసెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ నాన్–టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు తాము ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని బుధవారం రిజిస్ట్రార్ నరేష్ రెడ్డి, ఓఎస్డీ జితేంద్ర నాయక్ లను కలిసి, వినతిపత్రం సమర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా తాము ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను, తమ డిమాండ్లను ఆయన దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రిజిస్ట్రార్, ఓఎస్డీ లను కోరామన్నారు. ఈ సందర్భంగా కొన్ని ప్రధాన డిమాండ్లను తెలియజేశారు.

సర్వీసుల తక్షణ రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం అమలు. 61 సంవత్సరాల వయోపరిమితి పెంపు ఉత్తర్వు అమలు. ఆర్డర్ లేని వారికి నియామకపు ఆర్డర్లు. ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాల అమలు, పాత బకాయిల చెల్లింపు. రిటైర్ అయిన/మరణించిన ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించడం. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఇండస్ట్రియల్ లేబర్ కోడ్లను మన ఉద్యోగులకు వర్తింపజేయాలని కూడా విజ్ఞప్తి చేశామన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు యారాల రాజేష్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏ. అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ సభ్యులు సురేష్, బాలకృష్ణ, సుజాత, వెంకట్ ముదిరాజ్, రహీమ్, పాషా, ఈషా, సతీష్, ప్రవీణ్, మల్లికార్జున్, మహేశ్వరి, షఫీ, అలీం, గిరి, రాజశ్రీ, చిరంజీవి, రమేష్, జంగయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తార్నాకలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

### అడ్డుకున్న పోలీసులు...



సికింద్రాబాద్, డిసెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళను అవమాన పరుస్తూ, హిందూ సమాజాన్ని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ బండ కార్తీక చంద్ర రెడ్డి తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి వాక్యాలను నిరసిస్తూ బిజెపి పార్టీ రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగానే సికింద్రాబాద్ పరిధి లోని తార్నాక చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి బీజేపీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టి, సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుండగా పోలీసులు వచ్చి అడ్డుకొని దిష్టిబొమ్మను తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కార్తీక రెడ్డి మాట్లాడుతూ సీఎం వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు రవి ప్రసాద్ గౌడ్, పోచయ్య యాదవ్ వీరన్న, వెంకటేష్ గౌడ్, ఉపేందర్, నరేష్, హరి అనిత, శారద మల్లేష్, సౌందర్య తదితరులు ఉన్నారు

# హోం మంత్రి అమీషాతో బీసీల సమస్యలను చర్చించిన ఆర్ కృష్ణయ్య



సికింద్రాబాద్, డిసెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీ నాయకుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య హోం శాఖ మంత్రి అమీషాను పార్లమెంట్ చాంబర్లో కలిసి బీసీల సమస్యలపై అరగంటకు పైగా చర్చలు జరిపారు. తెలంగాణలో జరుగుతున్న స్థానిక సంస్థల బీసీ ఉద్యమం పైన చర్చించారు బీసీల జనాభా ప్రకారం విద్య ఉద్యోగం స్థానిక సంస్థల్లో, చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించే విధంగా రాజ్యాంగాన్ని సవరించాలని కృష్ణయ్య హోంమంత్రి అమిత్ షా ను కోరారు 17 డిమాండ్లతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రసాదం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు. బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్‌ను తొలగించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, ఎస్సీ /ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బి.సి.లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి. యాక్టు తీసుకురావాలని, ప్రపంచీకరణ సరళీకృత, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి అందుకే ఎస్సీ/ఎస్టీ /బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీం కోర్టు– హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ ఎస్టీ బి.సి.లకు రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బి.సి.లకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలన్నారు. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. కేంధ్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కల లో బి.సి. కులాల వాది లెక్కలు సేకరించాలని కోరారు.

### కేంద్ర హెూం శాఖ మంత్రి హామీ

జనాభా లెక్కలు రాగానే కులాల వారి వివరాలు తెలుస్తాయి అప్పుడు రిజర్వేషన్ల సమస్యలను శాశ్వత పరిష్కారం లభిస్తుందని హెూం మంత్రి అన్నారు. బిసి లకు న్యాయం చేయడంలో బీజేపీ ముందుంటుందని కులాల వారి లెక్కలు తీయడానికి గత ప్రభుత్వాలు ముందుకు రాలేదని ప్రభుత్వం కులాల వారి లెక్కలు చేయడానికి చరిత్రత్మకమైనదని లెక్కలు రాంగానే నిర్ణయం తీసుకుందామని అన్నారు. బీసీ డిమాండ్ల పై హెూం మంత్రి అమీత్ షా హామీ ఇచ్చారు .



## జిహెచ్ఎంసి విలీనానికి వ్యతిరేకంగా బీజేపీ అడిక్మెట్ డివిజన్ కార్యకర్తల సమావేశం

సికింద్రాబాద్, డిసెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): అడిక్మెట్ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు, రాజకీయ పరిణామాల నేపథ్యంపై బుధవారం కీలక కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బీజేపీ నాయకుడు వంశీ ప్రతాప్ నివాసంలో జరిగిన ఈ సమావేశానికి డివిజన్ అధ్యక్షుడు పి. సాయి కృష్ణ యాదవ్ అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పోచయ్య యాదవ్, శేష సాయి హాజరై పార్టీ బలోపేతంపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు పి. సాయి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ, డిసెంబర్ 7న జరగనున్న మహాధర్నాను ఘన విజయవంతం చేయడం పార్టీ శక్తిని ప్రజలకు చాటే పరీక్ష అని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను ధర్నాకు ఆహ్వానించాలని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి చేరుస్తూ బీజేపీ పోరాట ధోరణిని స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా పోచయ్య యాదవ్ మాట్లాడుతూ, జిహెచ్ఎంసి విలీన ప్రతిపాదనను పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, ఇది ప్రజల అభిప్రాయానికి విరుద్ధంగా తీసుకున్న నిర్ణయం అని తీవ్రస్థాయిలో విమర్శించారు. విలీన నిర్ణయం వల్ల పౌర సేవలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని, స్థానిక స్వపరిపాలన బలహీనపడే అవకాశంపై ఆందోళన వ్యక్తం చేశారు. శేష సాయి మాట్లాడుతూ, కేంద్రం ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేయడంలో ప్రతి కార్యకర్త అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. పార్టీ చేపట్టిన అన్ని కార్యక్రమాలు గ్రామ, వార్డు స్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా డివిజన్ స్థాయి నాయకత్వం కార్యాచరణను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నగర, రాష్ట్ర స్థాయి బీజేపీ నాయకులు, మహిళా మోర్చా, యువమోర్చా ప్రతినిధులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. సమావేశం అనంతరం స్థానిక సమస్యలపై కూడా పార్టీ ప్రతినిధులు అంతర్గత చర్చలు జరిపినట్టు సమాచారం.

## త్వరలో తత్కాల్లో ఓటీపీ ఆధారిత టికెట్లు విక్రయాలు

సికింద్రాబాద్, డిసెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇప్పటి వరకు రైలు బయలు దేరడానికి 24 గంటల ముందు తాత్కాల్ ఆధారిత టికెట్లు జారీ చేస్తున్న భారతీయ రైల్వేలు రాబోయే కొద్ది రోజుల్లో తత్కాల్‌లో ఓటీపీ ఆధారిత టిక్కెట్లను అమలు చేయా లని యోచిస్తోంది. సాధారణ వినియోగదారులకు ఈ సౌకర్యాన్ని మరింత సౌకర్యవంతంగా చేయడానికి రైల్వేలు ఓటీపీ ఆధారిత తత్కాల్ రిజర్వేషన్ వ్యవస్థను ప్రతిపాదించింది. మొదట రైల్వేలు జూలై 2025లో ఆన్‌లైన్ తత్కాల్ టికెటింగ్ కోసం ఆధార్ ఆధారిత ప్రామాణీకరణను ప్రవేశపెట్టాయి.తరువాత అన్ని జనరల్ రిజర్వేషన్లలో కూడా ఓటీపీ ఆధారిత రిజర్వేషన్లను అక్టోబరు 2025లో ప్రవేశపెట్టి సత్ఫలితాలు సాధించారు. కాగా ఓటీపీ ఆధారిత తత్కాల్ రిజర్వేషన్ విధానా న్ని టికెట్బుకింగ్ కౌంటర్ల లో నవంబరు 2025న పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టారు. ప్రస్తుతం ఓటీపీ ఆధారిత తత్కాల్ టికెట్ బుకింగ్ విధానం దేశ వ్యాప్తంగా 52 ప్రధానమైన రైళ్లలో అమలు చేస్తున్నారు.

### ఓటీపీ ఆధారిత తత్కాల్ టికెట్ బుకింగ్ విధానం ఇలా...

రిజర్వేషన్ కౌంటర్లలో తత్కాల్ లో బుక్ చేసుకున్నసమయంలో సదరు ప్రయాణీకుడు రిజర్వేషన్ ఫామ్లో నమోదు చేసిన మొబైల్ నంబరుకు ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీని ధృవకరించిన తరువాతనే ఆ టికెట్ నిర్ధారించబడుతుంది. దీని వల్ల నిజమైన ప్రయాణీకులకు అధిక డిమాండ్ ఉన్న టిక్కెట్లను బాగా పొందేందుకు ఉపయోగపడుతుందని రైల్వే అది కారులు చెపుతున్నారు. రైల్వే టికెటింగ్‌లో పారదర్శకత, ప్రయాణీకుల సౌలభ్యం , భద్రతను పెంచే దిశగా ఇది ఒక ము ఖ్యమైన అడుగు అని చెప్పారు.త్వరలో ఈ విధానాన్ని అన్ని రైళ్లలో అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.



## ఎత్తిపోతలలో ఘనంగా దత్త జయంతి వేడుకలు

### పవిత్ర స్నానాలతో ఆధ్యాత్మిక వాతావరణం

నాగార్జునసాగర్ డిసెంబర్ 3 వాయిస్ టుడే ప్రతినిధి: దత్త జయంతి పురస్కరించుకొని ఎత్తిపోతల వద్ద ఉన్న దత్తాత్రేయ స్వామి ఆలయంలో దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు ప్రతి ఏడు మాదిరిగానే ఈ సంవత్సరం కూడా భక్తులు పెద్ద సంఖ్యను హాజరవుతున్నారు. ప్రముఖ దత్తక్షేత్రమైన ఎత్తిపోతలకు భక్తులు భారీగా తరలి వెళ్తున్నారు,బుధవారం రాష్ట్రం నలుమూలల నుంచే కాక,ఇతర రాష్ట్రాల నుంచి కూడా వేలాదిగా భక్తులు వివిధ పీఠాలకు చెందిన స్వాములు తరలి వెళ్తున్నారు,గురువారం దత్త జయంతి సందర్భంగా పవిత్ర స్నానాలు,గురుచరిత్ర పారాయణం దత్తాత్రేయ దేవాలయం సమీపంలో సహజసిద్ధంగా ప్రవహించే కృష్ణానది జలపాతం వద్ద భక్తులు తెల్లవారుజామునే పవిత్ర స్నానాలు ఆచరించి ఆలయంలో స్వామివారికి జరిగిన ప్రత్యేక అభిషేకాలు,అలంకార పూజల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొననున్నారు.



## హిందు గాళ్లు బొందు గాళ్లు అన్నోళ్లు కాలగర్భంలో కలిసిపోయారు!

**హిందూ వ్యతిరేకిగా మారిన సీఎం రేవంత్ రెడ్డి కూడా అదే గతి పడుతుంది**

**ఇతర మతాల మెప్పుకోసం రేవంత్ రెడ్డి పాకులాడుతున్నారు**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

కరీంనగర్,డిసెంబర్ 03(వాయిస్ టుడే):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలే పరమావధిగా జీవిస్తున్నారని ,తన రాజకీయ అవసరాల కోసం ఇతర మతాల మెప్పుకోసం హిందూ దేవుళ్లను ద్వేషిస్తూ,హేళనగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి బేషరతుగా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ వ్యతిరేక వ్యాఖ్యలపై బిజెపి జిల్లా శాఖ కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో నిరసన కార్యక్రమం చేపట్టింది.ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ హిందువులను చులకన చేసి మాట్లాడారని, హిందుగాళ్లు,బొందు గాళ్లనీ నాడు కెసిఆర్ చేసిన వ్యాఖ్యలకు కాలమే సమాధానం చెప్పిందన్నారు.కెసిఆర్ చేసిన వ్యాఖ్యలకు హిందూ సమాజం తగిన బుద్ధి చెప్పిందని,నేడు ఆ పార్టీ కాలగర్భంలో కలిసిపోయే పరిస్థితి వచ్చిందన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కెసిఆర్ బాటలోనే నడుస్తున్నారని,అందుకే హిందూ సమాజంతో పెట్టుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు.మూడు కోట్ల దేవతలంటూ,ఒక్కో దేవునిపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందూ ప్రజల మనోభావాలు దెబ్బ తీసేలా ఉన్నాయన్నారు.హిందూ దేవుళ్ళ గురించి వ్యాఖ్యలు చేసినట్టు ఇతర మతాల దేవుళ్ళ గురించి రేవంత్ రెడ్డికి మాట్లాడే దమ్ము ధైర్యం ఉందా అని ఆయన ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి హిందూ ద్వేషిగా మారారన్నారు. హిందూ దేవుళ్ళతో,హిందూ సమాజంతో పెట్టుకుంటున్న రేవంత్ రెడ్డి గత కెసిఆర్ లాగే కాలగర్భంలో కలిసిపోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల రమేష్, వాసాల రమేష్,కళ్లెం వాసుదేవరెడ్డి,గువ్వల శ్రీనివాస్, కటకంలోకేష్,జోన్ ప్రెసిడెంట్ పాదం శివరాజ్,బండారు గాయత్రి,తణుకు సాయి కృష్ణ, అవదుర్తి శ్రీనివాస్ నరహరి లక్ష్మారెడ్డి, ఆవిడల చైతన్య, నాంపల్లి శ్రీనివాస్, ప్రసన్న, యువ క్రాంతి,అక్షయ్,కట్ట రాజు,ప్రసాద్, బోయిన్ శ్రీను,జి రవి,అనిష్,పాశం తిరుపతి,ఆకుల నరేష్, అజయ్, వెంకటేష్,సందీప్, శ్రీధర్, అనిల్, విజయ్,కలికోట మోహన్, నారాయణ, జిత్తు,నవీన్ పాల్గొన్నారు




## జర్నలిస్టుల సమస్యలపై మహా ధర్నా

పెద్దపల్లి జిల్లా: డిసెంబర్. 3 (వాయిస్ టుడే) : పన్నెండేండ్లుగా నిర్లక్ష్యానికి గురవుతున్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ... మాసాబ్ ట్యాంక్ లోని సమాచార కమిషనర్ కార్యాలయం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (TUWJ) ఆధ్వర్యంలో బుధవారం నాడు జరిగిన మహా ధర్నా అనూహ్యరీతిలో విజయవంతం అయ్యింది. టీయూడబ్ల్యూజే పిలుపుపై స్పందించి, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో జర్నలిస్టులు తరలి రావడం జర్నలిస్టుఈ మహా ధర్నాకు యూనియన్ అనుబంధ సంస్థలైన తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం, మహిళా జర్నలిస్టుల విభాగం, తెలంగాణ ఉర్దూ జర్నలిస్టుల సమాఖ్యలతో పాటు హైదరాబాద్ ప్రెస్ క్లబ్, జూబ్లీహిల్స్ హౌజింగ్ సొసైటీ, జవహర్ లాల్ హౌసింగ్ సొసైటీ, టీజేఏలు సంపూర్ణ మద్దతును ప్రకటించి మహా ధర్నాలో భాగస్వామ్యమయ్యాయి. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ మహా ధర్నాలో, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం. ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ,ఉప ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, నగునూరి శేఖర్, చిన్న పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్ కుమార్ రెడ్డి, రమేష్, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, కె.ఎన్.హరి, వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, హరీష్, జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, వి. యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి,మధు గౌడ్, ఫైసల్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఏ. రాజేష్, ఉర్దూ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్, సీనియర్ మహిళా జర్నలిస్టులు విమల, అత్తలూరి అరుణ, వాకటి మంజుల, కళ్యాణం రాజేశ్వరీ తదితరులు మాట్లాడారు.

## శబరిమలవెళ్ళు అయ్యప్ప స్వాములకు బస్సు సౌకర్యం



తొర్రూరు, డిసెంబర్ 3 వాయిస్ టుడే : ఈనెల 17వ తారీఖున తొర్రూర్ డిపో నుండి శబరిమలైకి బస్సు బయలుదేరుతున్నట్లు తొర్రూరు ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సులో 15 సీట్లు ఖాళీగా ఉన్నాయి. శబరిమలై వెళ్ళు అయ్యప్ప స్వాములు ప్రయాణించటకు టికెట్ ఎనిమిది వేల రూపాయలు, 7 రోజుల ప్రయాణ సౌకర్యం కలదు. అయ్యప్ప స్వాములు వెళ్ళు పుణ్యక్షేత్రములు శ్రీశైలం, మహానంది,అహోబిలం, పలని, గురువాయర్, అయ్యప్ప సన్నిధానం, త్రివేండ్రం, రామేశ్వరం మధురై, శ్రీరంగం, అరుణాచలం, శ్రీ కాళహస్తి, తొర్రూర్. శబరి యాత్ర చేయు అయ్యప్ప స్వాములు డిపో నందు సంప్రదించగలరని ఆమె పేర్కొన్నారు. ఇట్టి ప్రయాణం సద్వినియోగ చేసుకోగలరని కోరారు. ఇట్టి ప్రయాణంలో సివిల్ స్వాములు కూడా వెళ్లి అయ్యప్పను దర్శించుకొనుటకు అవకాశం కలదు. వెళ్ళుఅయ్యప్ప భక్తులు తొర్రూరు డిపో నందు సంప్రదించాలన్నారు.

# భవిత కేంద్రాలతో దివ్యాంగుల మానసిక అభివృద్ధి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



తిమ్మాపూర్,డిసెంబర్ 03 (వాయిస్ టుడే):భవిత కేంద్రాల్లో ప్రత్యేక విద్యా విధానం ద్వారా దివ్యాంగ పిల్లలు మానసికంగా అభివృద్ధి చెందుతారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన భవిత కేంద్రాన్ని (ప్రత్యేక అవసరాలు గల పిల్లల పాఠశాల) జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ భవిత కేంద్రాల్లో ప్రత్యేక పద్ధతిలో విద్యా బోధన ద్వారా దివ్యాంగ విద్యార్థుల్లో ఎంతో మార్పు కనిపిస్తోందని తెలిపారు. చిన్న వయసులోనే భవిత కేంద్రంలో చేర్పిస్తే ప్రత్యేక అవసరాలు గల పిల్లలు తల్లిదండ్రుల అవసరం లేకుండానే సొంతంగా వారి పనులు చేసుకునే స్థాయికి చేరుకోగలరని అన్నారు. జిల్లాలో "దివ్య దృష్టి" కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అంధుల,బధిరుల పాఠశాల, భవిత కేంద్రాలను ఎంతగానో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అక్కడ చదివే పిల్లల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. అధికారులకు, పాఠశాలలు, ఆసుపత్రుల సిబ్బందికి సైగల భాష నేర్పడం ద్వారా బధిరుల భావాలను వారు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. భవిత కేంద్రాల్లో పని చేస్తున్న ప్రత్యేక విద్య బోధించే ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని అన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ దివ్యాంగుల కోసం జిల్లాలో అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. దివ్యాంగుల పాఠశాలలు, భవిత కేంద్రాల్లో అన్ని రకాల సదుపాయాలను కల్పించామని తెలిపారు. భవిష్యత్తులో దివ్యాంగ విద్యార్థుల చదువుకు, వారి అభివృద్ధికి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. మహాత్మా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బోధన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు.విద్యార్థులతో పాఠాలు చదివించారు.కొందరు విద్యార్థులు పాఠాలు సరిగ్గా చదవకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.ప్రతి రోజు పాఠాలు బిగ్గరగా చదవించాలని అన్నారు. బుధవారం భోదనలో ప్రతి విద్యార్థిని భాగస్వామ్యం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో మల్హోత్ర, విద్యా శాఖ కో ఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్ ఎంఈఓ శ్రీనివాస్, డిఈ కృష్ణ కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భారత్ వికాస్ పరిషత్ ఛారిట్రబుల్ ట్రస్ట్ సేవలు హర్షనీయం

**కాజీపేట్ ఏ.సి.పి. పింగిలి ప్రశాంత్ రెడ్డి**



హన్మకొండ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 03 : భారత్ వికాస్ పరిషత్ (బివిపి) ట్రస్టు హైదాబాద్ వారు పేద విద్యార్థులను అక్కున చేర్చుకొని వారికి ఉపకార వేతనాలను అందించటం హర్షణియమనీ కాజీపేట్ ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం హన్మకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్ లో బివిపి ఓరుగల్లు శాఖ ఆధ్వర్యాన భారత్ వికాస్ పరిషత్ ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో పేద తల్లితండ్రుల ను కోల్పోయిన పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్ర మానికి ముఖ అతిధిగా హజరైన ఆయన మాట్లాడుతూ, పెద విద్యార్థులు ఒకలక్ష్యాన్ని నిర్దేశించుకొని, తల్లిదండ్రులు గర్వపడేలా తమ లక్ష్యసాధనకు కృషి చేయా లన్నారు. మార్పు అనేది ఒక్క వ్యక్తి పూనుకొంటేనే సాధ్యపడుతుందని, గాంధీ అబ్దుల్ కలాం ఆజాద్ ల జీవితాలే దానికి నిదర్శనమనీ, విద్యార్థులు స్వామి వివేకానందుని స్ఫూర్తితో తమవ్యక్తిత్వ నిర్మాణం చేసుకోవాలన్నారు.

ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా వచ్చేసిన హాజరై న బి వి పి తెలంగాణ ప్రాంత కార్యదర్శి శివరామకృష్ణ మాట్లాడుతూ మా ట్రస్ట్ చైర్మన్ అశ్విని సుబ్బారావు ఆలోచన మేరకు ట్రస్ట్ నుండి 600 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం హైదరాబాద్ నగరంలో చదివే విద్యార్థులకు మాత్రమే 300 మందికి మాత్రమే ఉపకార వేతనాలు అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా హన్మకొండ వరంగల్ లోని వివిధ పాఠశాలలకు చెందిన 16 మంది విద్యార్థిని విద్యార్థులకు ఒక్కొక్కరికి 5000 రూపాయలు పంపిణీ చేశారు. వారిలో ప్రభుత్వ పాఠశాల హనుమకొండ నుండి ఎం రాజేష్, సిహెచ్ సిద్ధార్థ, మర్కాజి హై స్కూల్ నుండి పి సాయి వర్షిత్, ఏ విష్ణు, ప్రభుత్వ పాఠశాల జూలైవాడ నుండి సలీమా బేగం,వి నందిని, ప్రభుత్వ బాలికల పాఠశాల లష్కర్ బజార్ నుండి నుండి బి హరిణి, ఎస్ రాగిణి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సుబేదారి నుండి బి సాత్విక,కే మానస, టి శిరీష, జి చరణ్, నాగార్జున ప్రైమ్ హై స్కూల్ నుండి సిహెచ్ ఆరాధ్య, సిహెచ్ అభిజ్ఞ, జెడ్ పి హెచ్ ఎస్ హసన్పర్తి నుండి డి రిషిక్ ఉన్నారు. కార్యక్రమం లో ప్రాక్టీ సింగ్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వీరభద్రంతో పాటు చంచల్ అగర్వాల్, కే సత్యనారాయణ, బి వెంకటరెడ్డి, ఏం సంతోష్ రెడ్డి, విసి రామారావు, దామోదర్ రాములు,నివేదిత విద్యార్థుల తల్లిదండ్రులు( సింగిల్ పేరెంట్స్) తదితరులు పాల్గొన్నరు.



## 32 డివిజన్లో తడి చెత్త, పొడి చెత్త అవగాహన కార్యక్రమం

**పాల్గొన్న కార్పొరేటర్ పల్లం పద్మ రవి**

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 03: గ్రేటర్ వరంగల్ 32 వ డివిజన్ లో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, మేయర్ సుధారాణి కమీషనర్ ల ఆదేశాల మేరకు బుధవారం తడి చెత్త పొడి చెత్త వేరు చేసే కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా కార్పొరేటర్ పల్లం పద్మ రవి మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త బండిలో వేయగలరని డివిజన్ లో పరిసరాల పరిశుభ్రత పాటించి నగరంలో ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దాలని డివిజన్ ప్రజలను కోరడం జరిగినది. నేటి నుండి ప్లాస్టిక్ కానీ మరి ఏ ఇతర వ్యర్థాలను మోరిలో వేయొద్దని వేసినచో పెనాల్టీ మరియు చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ప్రతి మహిళా పాల్గొనాలని డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజు జవాన్ కిరణ్,రాము, బాలు, ఓబి మమత, నీలం శాంత,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

గన్నవరం: జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం మధ్యాహ్నం గన్నవరం మండలంలోని తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించి పలు రిజిస్టర్లు, దస్త్రాలను తనిఖీ చేశారు. వివిధ అంశాలకు సంబంధించిన రిజిస్టర్లు, నెలవారి నివేదికలు, పలు సర్వేల పురోగతి, కార్యాలయంలోని ఖాళీ పోస్టులు తదితర వివరాలపై తహసీల్దారును అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన సిబ్బంది అటెండెన్స్, మూవ్మెంట్, బౌండెడ్ లేబర్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) అర్జీల రిజిస్టర్లు, డిప్యూటీ తహసీల్దారు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వ్యక్తిగత రిజిస్టర్లు, మండల సర్వేయర్ల రిజిస్టర్లు, డిస్పాచ్ రిజిస్టర్, పే బిల్, ట్రెజరీ రీకన్సిలేషన్, ట్రెజరీ బిల్ రిజిస్టర్, టూర్ ప్రోగ్రాం, ల్యాండ్ అక్విజిషన్, ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ యాక్ట్, ఆర్ ఓ ఆర్, కోర్టు కేసుల హౌస్ సైట్స్ తదితర రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు.రిజిస్టర్లను పెండింగ్ లో ఉంచకుండా ఏ రోజుకారోజు అప్డేట్ చేసుకోవాలని ఆయన అధికారులు, సిబ్బందికి ఈ సందర్భంగా సూచించారు. కలెక్టర్ తో పాటు మండల తహసిల్దార్ కేవీ శివయ్య, డిప్యూటీ తహసీల్దారు భవాని, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**- పాల్గొన్న డిప్యూటీ కలెక్టర్ బి సంధ్యారాణి**



వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 03 : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవన్ని పురస్కరించుకొని బుధవారం వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజ్ లోని ఎన్నారై ఆడిటోరియం హాల్ లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి రాజమణి అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ%శీ% లో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్య రాణి మాట్లాడుతూ, ముందుగా దివ్యాంగుల కు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.దివ్యాంగులు అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని, చాలా ప్రతిభావంతులని తెలిపారు. వరంగల్ జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దివ్యాంగులు అందరూ సంఘాలుగా ఏర్పాటు అవ్వాలని కోరడం జరిగింది.

ప్రతి సంఘంలో ఐదుగురు నుండి 15 మంది వరకు ఆ సంఘంలో సభ్యులుగా ఉంటారు. సంఘంలో చేరిన దివ్యాంగ సభ్యులకు మాత్రమే %సతీఝ% తరఫున ఒక్కొక్క సంఘానికి 20 లక్షల దాకా బ్యాంకు నుండి లోన్లు ఇప్పటించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా జరిగే ప్రతి సంక్షేమ పథకాలను దివ్యాంగులు అందరూ కూడా ఉపయోగించు కోవాలని కోరడం జరిగింది. జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి రాజమణి మాట్లాడుతూ దివ్యాంగులను గౌరవించుకోవడం మనందరి బాధ్యతగా చెప్పారు. అలాగే జిల్లా సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగులకు అందే ప్రయోజనాలని పలు సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరడం జరిగింది. ఇటీవలే దివ్యాంగుల సహాయ ఉపకరణాల కోసం వచ్చిన నోటిఫికేషన్ లో భాగంగా అర్హత కలిగిన దివ్యాంగులను జిల్లా సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలోఎంపిక చేయడం జరిగిందని, త్వరలో ఎంపిక చేసిన దాని ఆధారంగా వారికి పరికరాలు అందిస్తామని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి (DRDA) మాట్లాడుతూ, ఫిబ్రవరి 2025 వరకు దివ్యాంగుల కొరకు సదరం సర్టిఫికెట్ ఇచ్చారని ఆ తదుపరి అనగా మార్చ్ 2025 నుండి సదరం బదలు యూ డి ఐ డి ( యూనిక్ డిజబులిటీ ఐడెంటిటీ కార్డు) జారీ చేస్తున్నామని తెలిపారు. ఇందులో ఇంతకుముందు ఏడు రకాల వైకల్యాలు ఉండేవని ఇప్పుడు అవి 21 రకాలుగా మార్పు చేసి యు డి ఐ డి ఇస్తున్నామని తెలిపారు. వైకల్యం కలిగిన దివ్యాంగులు మీసేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని ఎంజీఎం హాస్పిటల్ మరియు రీజనల్ కంటి హాస్పిటల్ నందు డాక్టర్ల ద్వారా అర్హత కలిగిన వారికి ప్రాసెస్ చేయడం జరుగుతుందన్నారు. వారికి పోస్టు ద్వారా యూ డి ఐ డి కార్డు రావడం జరుగుతున్నది. దీనిని వైకల్యం కలిగిన దివ్యాంగులు సద్వినియోగం చేసుకొని యు డి ఐ డి కార్డు పొందాలని తెలిపారు. సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి దివ్య దేవరాజన్ ఐఏఎస్ ప్రతి జిల్లా లోని ఒక హాస్పటల్ కి 10 లక్షల రూపాయలు మంజూరు చేశారని, అందులో భాగంగా వరంగల్ జిల్లాలోని దివ్యాంగుల కొరకు ఎంజీఎం హాస్పిటల్ లోని ఒక భవనంలో ప్రత్యేక సదుపాయాలు కల్పించడానికి వీటిని ఉపయోగిస్తామని తెలిపారు. దీనికోసం గౌరవ కలెక్టర్ తో మరియు ఎంజీఎం సూపర్డెంట్ తో మాట్లాడి ఉపయోగిస్తామని తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలోని దివ్యాంగులు దివ్యాంగుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసే దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలలో చేరాలని, అందులో ఉన్నవారికి మాత్రమే బ్యాంకు ద్వారా లోన్లు మంజూరు చేపించి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే జిల్లా దివ్యాంగుల కమిటీ సభ్యులు అందరూ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శు భాకాంక్షలు తెలపడం జరిగింది.

కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అలాగే తదనంతరం జిల్లా దివ్యాంగుల కమిటీ సభ్యులకు మరియు వరంగల్ జిల్లాలోని విశిష్ట సేవలు అందిస్తూ మరియు పలువురికి ఆదర్శంగా ఉన్న ఆరుగురు దివ్యాంగులకు సన్మానం చేయడం జరిగింది. అలాగే గత నెల 29 న నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి మరియు రెండవ బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. పాల్గొన్న దివ్యాంగుల అందరికీ భోజన సదుపాయం కూడా కల్పించడం జరిగింది.

కార్యక్రమంలో %ణవీఆూ% డాక్టర్ సాంబశివరావు డీఈవో రంగయ్య నాయుడు డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సాత్విక , లీడ్ బ్యాంకు మేనేజర్ హవేలీ రాజు %ఝూా% అనిల్ కుమార్ పిడి మెప్మా రేణుక మరియు ఇతర జిల్లా అధికారులు మరియు సిబ్బంది, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, డి ఆర్ డి ఏ సిబ్బంది, జిల్లా దివ్యాంగుల కమిటీ మెంబర్లు, పలు దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, దివ్యాంగ విద్యార్థులు, జిల్లా నలుమూలల నుండి దాదాపు 500 మంది దివ్యాంగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## న్యూ కౌటిల్యాస్ సెయింట్ అమన్ హై స్కూల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం

**వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 03 :** కరిమాబాద్ న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమన్ హై స్కూల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని స్థానిక మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమం సభాధ్యక్షులు పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా స్థానిక మిల్స్ కాలని పోలీస్ స్టేషన్ నుండి సైబర్ విభాగపు పోలీసులు హెడ్ కానిస్టేబుల్ తయ్యబ్ అలీ, కానిస్టేబుళ్లు చంద్రశేఖర్ ప్రదీప్, విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన తరగతులను నిర్వహించి వాటి బారిన పడకుండా ఇలా జాగ్రత్తగా ఉండాలో అవగాహన కల్పించారు. ఎస్సై శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ టోల్ ఫ్రీ నెంబర్ 1930 యొక్క ఆవశ్యత అలాగే మొబైల్ ఫోను ఉపయోగించే విధానము ఆన్లైన్ మరియు గేమింగ్ విధానాలను వివరించారు.

ఎటువంటి ఏపీకే ఫైల్స్ డౌన్లోడ్ చేయరాదన్నారు మరియు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న మొబైల్ రీల్స్ / ఇన్స్టాగ్రామ్ / ఫేస్బుక్ లాంటి అనవసరమైన ఆప్ లను వినియోగించవద్దని, ముఖ్యంగా ఇంటిలో ఉండే ఆడవాళ్లు అమ్మాయిలు తమ తమ సొంత సమాచారం ఫోటోలు వీడియోలు ఇతరులతో పంచుకోరాదని అన్నారు. మరియు వారు ఆన్లైన్ పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరమని అన్నారు. కోడం శ్రీధర్ మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న అన్యాయాలు దొంగతనాలను అరికట్టవలసిన బాధ్యత భావి భారత పౌరులైన నేటి విద్యార్థులపై ఎంతో ఉందన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల ఉత్సవములు..

కృష్ణాజిల్లా: గన్నవరం మండల పరిధిలోని కేసరపల్లి శివారు వెంకట నరసింహ పురం కాలనీ లో మహానయీము ప్రార్థనా మందిరం వారు నిర్వహించు అంతర్జాతీయ దివ్యాంగుల ఉత్సవం సెమీ క్రిస్మస్ ఆరాధన డిసెంబర్ 3 4 5 బుధ గురు శుక్రవారములు ప్రతిరోజూ ఆరు గంటలకు జరుపబడునని పాస్టర్ ఎన్ జోసఫ్ రాజు సంఘ పెద్దలు సంఘస్తులు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల ఉత్సవముల సందర్భంగా ఈ సెమీ క్రిస్మస్ ఆరాధన ప్రార్థనా కార్యక్రమాలు జరపబడుతున్నయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిషప్ బి స్వర్జన్ రాజు, పాస్టర్ వినయ్ కుమార్, రివర్ ఎం జోసెఫ్, పి డేవిడ్ రాజు, డి జాషువా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. సంఘస్తులు గ్రామస్తులు అందరూ పాల్గొని ఈ మూడు రోజుల సెమీ క్రిస్మస్ ఆరాధనలు జయప్రదం చేయాలి అన్నారు.

## వివాహిత మహిళా అదృశ్యం



వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా డిసెంబర్ 3 : (జడ్చర్ల )నవాబు పేట్ మండలం పరిధిలో ఉన్న హన్మసానిపల్లి గ్రామానికి చెందిన చాకలి మమత (25) అదృశ్యమైన కేసు బుధవారం పోలీసులకు చేరింది. యువతి సోదరుడు మహేశ్ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం మమతను పది సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన ఆమె మేనమామ గోపాల్‌కు వివాహం చేశారు. దంపతులకు ఒక బాబు, ఒక పాప ఉన్నారు. అయితే సంసారం విషయంలో మమత,గోపాల్ దంపతులు తరచూ గొడవపడేవారని కుటుంబ సభ్యులు తెలిపారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వారి ఇల్లు కూలిపోవడంతో ఇద్దరు పిల్లలతో కలిసి మమత తన తల్లి ఫాతిమా వద్దే ఉండేది. కూలి పనులు చేస్తూ జీవనం సాగించే మమత, గత నెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు "కూలికి వెళ్తున్నాను" అంటూ ఇంటి నుంచి బయలుదేరి వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు, పరిచయస్తుల వద్ద గాలించినా ఆమె తెలియకపోవడంతో తమ్ముడు మహేశ్ పోలీసులను ఆశ్రయించారు. కుటుంబ గొడవల కారణంగా రెండు రోజుల పాటు ఎక్కడికైనా వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే మమత, ఈసారి 15 రోజులైనా రాకపోవడంతో కుటుంబీకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సంఘటనపై మమత సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే ప్రకటనలు పెట్టవద్దు ఎస్ఐ కృష్ణయ్య



మాడుగులపల్లి డిసెంబర్ 3 (వాయిస్ టుడే ) : వాట్సాప్ పేస్ బుక్ లో కానీ ఒకరి మీద మరొకరు రెచ్చగొట్టే ప్రకటనలు పెడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మాడ్గులపల్లి ఎస్సై కృష్ణయ్య హెచ్చరికలు జారీ చేశారు. బుధవారం ఎస్సై ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెచ్చగొట్టే వ్యాఖ్యలను చేయకుండా నీతి నిజాయితీగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలను ఈ సందర్భంగా కోరారు,

## "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" తో సైబర్ నేరాల నియంత్రణ

**జిల్లా పోలీస్ కార్యాలయంలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పోస్టర్ల ఆవిష్కరణ**




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 3 బీ జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో సైబర్ నేరాల నివారణపై అవగాహన పెంచేందుకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు,జిల్లా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో 42 రోజులపాటు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజు తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు,ఇతర పోలీస్ అధికారుల సమక్షంలో సైబర్ నేరాల నివారణ కొరకు రూపొందించిన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పోస్టర్లను జిల్లా ఎస్పీ విడుదల చేశారు.06 వారాల పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే సైబర్ నేరాల నివారణ అవగాహన కార్యక్రమాల్లో జిల్లాలోని పోలీస్ స్టేషన్ల అధికారులు, సీఐలు, డీఎస్పీలు "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ అశోక్,సిఐ జితేందర్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ సీహెచ్.శ్రీనివాస్, ఇ.శ్రీనివాస్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఎస్సైలు రాజమౌళి,శ్రీను లు పాల్గొన్నారు.

# బతుకమ్మ బండ మాయం?

**కబ్జాదారుల కబంధహస్తాల్లో బతుకమ్మ!**

**వడ్డేపల్లి శివారు సర్వే నంబర్ 690లో 33గుంటల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా..**

**ఈ మధ్యే 'ప్రభుత్వ భూమి' అని బోర్డు పెట్టిన అధికారులు**

**బోర్డు మాయం.. చుట్టూ రేకులు ప్రత్యక్షం!**

**అది ముమ్మాటికి 'మా బతుకమ్మ బండ' అంటున్న స్థానికులు**


(ప్రభుత్వ భూమి అని ఇటీవల అధికారులు పెట్టిన బోర్డు..)

**నివ్వెరపోతున్న గత రెవెన్యూ అధికారులు!**

హనుమకొండ జిల్లా: నగరంలో కబ్జాలకు అంతులేకుండా పోతుంది.. అసైన్డ్ భూములు సీలింగ్ భూములు కుంటలు చెరువులు నాళాలు కబ్జా చేస్తున్న కబ్జాదారులు నేడు చివరకు తెలంగాణ మహిళలు ఆరాధ్య దైవంగా భావించే బతుకమ్మ ఆటకు సంబంధించిన బతుకమ్మ బండ(ప్రభుత్వ స్థలం) ను కూడా తమ కబంధహస్తాల్లో బంధించారు. హనుమకొండ జిల్లా హన్మకొండ మండలం వడ్డేపల్లి గ్రామ శివారు సర్వేనెంబర్ 690 లో గల బతుకమ్మ బండ అని పిలవబడే 33 గుంటల ప్రభుత్వ స్థలం కబ్జాకు గురైందని తెలుస్తుంది.. గత కొన్నేళ్లుగా గ్రామానికి చెందిన మహిళలు వేల సంఖ్యలో బతుకమ్మ కు కేటాయించిన బతుకమ్మ బండ స్థలంలో బతుకమ్మ ఆడి పక్కనే ఉన్న వడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేసేవారు. నగరం అభివృద్ధి చెందుతున్న క్రమంలో భూములకు రెక్కలు రావడంతో బతుకమ్మ బండ స్థలం కబ్జాదారుల కంటపడింది. ఆలోచన వచ్చిన వెనువెంటనే తమ తెలివితో కబ్జాదారులు పక్కనే ఉన్న సర్వే నెంబర్ లతో తప్పుడు పత్రాలు సృష్టించి గతంలోనే బతుకమ్మ బండను కబ్జా చేసే ప్రయత్నాలు చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కొన్ని సందర్భాలలో కబ్జాదారులపై స్థానికులు తిరగబడిన రోజులు కూడా ఉన్నాయని, ఆ సందర్భంలో రెవెన్యూ అధికారులు జోక్యం కలిగించుకొని ఇది ప్రభుత్వ భూమి అని సర్వేనెంబర్ 690 అని బోర్డును పాతితే కొద్ది రోజులకే ఆ బోర్డును కూడా కబ్జాదారులు తొలగించారని వారు చెబుతున్నారు.

**బోర్డు పాతిన అధికారులు..**

**తొలగించిన కబ్జాదారులు**

వడ్డేపల్లి శివారు ప్రభుత్వ భూమి అని.. ఆక్రమించినచో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని గత రెండు నెలల క్రితం హనుమకొండ మండలం తహశీల్దార్ ఆధ్వర్యంలో బోర్డును పాతారు. అయితే కబ్జాదారులు ఆ ఆ బోర్డు ను రాత్రికి రాత్రే తొలగించారు బోర్డును తొలగించిన కొద్ది రోజులకే గుర్తు తెలియని కొందరు వ్యక్తులు బతుకమ్మ బండ స్థలం చుట్టూ ఉన్న నివాసాలకు విద్యుత్ స్తంభాలకు %ఔవీజ% అని రాసి స్థానికులకు ఎలాంటి అనుమానం రాకుండా ఉండే ప్రయత్నం చేశారు గత వారం రోజులుగా బతుకమ్మ బండ స్థలం చుట్టూ రేకులతో ఫెన్సింగ్ నిర్మాణం ఏర్పాటు చేసి లోపల నిర్మాణాలు చేపట్టడానికి భారీ హిటాచీలను లారీలను ఏర్పాటు చేసుకున్నారు బతుకమ్మ బండ స్థలంలో ప్రభుత్వ భూమి బోర్డు మాయమై చుట్టూ రేకులు ప్రత్యక్షమవడంతో స్థానికులు అవాక్కవుతున్నారు. స్థానిక మండల రెవెన్యూ అధికారుల ప్రోత్బలం లేకుండానే ఇంత జరుగుతుందా అని బహటంగానే చర్చించుకుంటున్నారు.

**ఇది ముమ్మాటికి మా బతుకమ్మ బండ స్థలమే..**

వడ్డేపల్లి గ్రామ శివారు సర్వే నెంబరు 690 లో గల 33 గుంటల ప్రభుత్వ భూమి ఇది ముమ్మాటికి మా గ్రామానికి చెందిన బతుకమ్మ బండకు సంబంధించిన స్థలమేనని స్థానికులు చెబుతున్నారు ఎంతోమంది కబ్జాదారులు ఈ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించినప్పటికీ గ్రామస్తులు అందరం తిరగబడ్డామని ఇంత జరుగుతున్న స్థానిక అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం చూస్తుంటే అనుమానాలు కలుగుతున్నాయని అంటున్నారు. గత కొన్నేళ్ల క్రితం తాము పొలాలు పండిస్తున్న సమయంలో ఈ భూమి నుంచే వడ్డేపల్లి చెరువు మత్తడి నీరు పొలాల్లోకి పోవడానికి నాలా ఉండేదని ముందుగా అది మూశారు అని వాపోతున్నారు. అంతే కాకుండా పక్కనే ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కూడా కొంత ప్రభుత్వ భూమి ఉందని బహిరంగంగానే అంటున్నారు. ఈ విషయమై ప్రస్తుత తాసిల్దారు ఫోన్ చేసి అడగగా అది ప్రభుత్వ స్థలం కాదని ప్రైవేట్ స్థలమని పొరపాటుగా మేము అందులో బోర్డు పెట్టామని సమాధానం ఇస్తున్నట్టు స్థానికులు చెబుతున్నారు

**రెవెన్యూ అధికారులు కండ్లు తెరవాలి..**

వడ్డేపల్లి శివారు సర్వేనెంబర్ 690 లో గల 33 గుంటల భూమిని స్థానికులు ప్రభుత్వ స్థలమని.. బతుకమ్మ బండ ఆడే స్థలమని ఇంత బహిరంగంగా అంటున్న స్థానిక మండల రెవెన్యూ అధికారులు కండ్లు తెరవకపోవడం, జరుగుతున్న నిర్మాణాలను అడ్డుకోకపోవడం చూస్తుంటే వారు కళ్ళు మూసుకున్నారా అని ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా స్థానిక అధికారులు జోక్యం చేసుకొని నిద్రవస్థలో ఉన్న తమ కళ్ళు తెరిచి.. కళ్ళల్లో ఉన్న మసకను తొలగించుకొని కబ్జాదారుల కబంధ హస్తాల నుంచి బతుకమ్మ బండను కాపాడాలని వేడుకుంటున్నారు..

**కలెక్టర్ గారు బతుకమ్మను కాపాడండి..**
**(రేపటి సంచికలో!)**



## భారత్ విభిన్న సంస్కృతుల నిలయం శ్రీ దత్తగిరి పీఠాధిపతులు

**- భక్తిశ్రద్ధలతో శ్రీ చండీ,శ్రీ దత్త యజ్ఞాలు**

**- నేడు దత్తాత్రేయ జయంతి.. దీపోత్సవం, డోలారోహణ**

వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ఝరాసంగం డిసెంబర్ 03: భారతదేశం సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని, ప్రతి ఒక్కరు భారతదేశపు సంస్కృతి, సంప్రదాయాలను పాటించాలని గురువులను, తల్లిదండ్రులను గౌరవించాలని బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. శ్రీ దత్త జయంతి సందర్భంగా రెండవ రోజు దత్త యజ్ఞం చండీ యజ్ఞం, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, ఉదయం 10:45 గణపతి పూజ%తీశీ% ప్రారంభమైన యజ్ఞం పుణ్యాహవచనం, మంటపారాధన, ఆవాహిత దేవపూజ, శ్రీ యంత్రపూజ, శ్రీ చండీ పారాయణం, మహా మంగళహారతితో 3:34 యజ్ఞం పూర్ణాహుతితో ముగిసింది. అనంతరం ఆశ్రమ పీఠాధిపతులు మాట్లాడుతూ... భారతదేశ సంస్కృతి భారతదేశంలో వేర్వేరుగా ఉన్న అన్ని మతాలు, వర్ణాలు, కులాల , వర్గాల సమష్టి కలయిక అని దేశంలో వివిధ భాషలు, మతాలు, సంగీతం, నృత్యం, ఆహారం, నిర్మాణ కళ , ఆచారాలు, వ్యవహారాలు దేశంలో ఒక్కో ప్రాంతానికి ఎంతో భిన్నంగా ఉంటాయని కని భారతీయ సంస్కృతి అనేది అనేక సంస్కృతుల సమ్మేళనంగా పిలవబడుతుందన్నారు, యజ్ఞానికి సుమారుగా 116 మంది దంపతులు హాజరయ్యారు, తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు హాజరై శ్రీ దత్తాత్రేయ స్వామి, పంచ వృక్షాలు, జ్యోతిర్లింగాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్లో బాంబు పేలుడు

**కుక్క బాంబును కొరకడంతో బాంబు పేలి కుక్క మృతి.**

**బాంబు పేలుడు శబ్దంతోప్రయాణికులు పరుగులు.**

**ముఖ్యమంత్రి పర్యటన మరుసటిరోజే ఘటన.**

**ఉలిక్కిపడ్డ కొత్తగూడెం పట్టణం**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 3 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్లో నాటు బాంబు పేలి శునకం మృతి చెందిన ఘటన బుధవారం ఉదయం 10:45 గంటలకు రైల్వే రైల్వే స్టేషన్ లోని ఫస్ట్ ప్లాట్ఫారం లోని రైల్వే ట్రాక్ మీద చోటు చేసుకుంది.శునకం బాంబును కొరికి మృతి చెందిన సంఘట కొత్తగూడెం జిల్లా కేంద్రంలో తీవ్ర కలకలం రేపింది. బాంబు పేలుదాటికి ప్రయాణికులు పరుగులు తీశారు. దుండగులు ఈ బాంబు సామాగ్రిని ఎక్కడి నుంచి తెచ్చి ఉంటారు. ఉల్లిగడ్డ ఆకారంలో దారంతోటి నాటు బాంబును తయారుచేసి ఈ బాంబులు ఏ విధంగా ఇక్కడికి వచ్చి ఉంటాయని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గుత్తికొయ్యలు అడవి జంతువులను చంపటం కోసం తయారుచేసి ఉండవచ్చని గుత్తి కొయ్యలు ప్రయాణిస్తున్న సమయంలో భయపడి రైల్వే ట్రాక్ మీద పడేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నట్టు తెలుస్తుంది.నాటు బాంబులు రైల్వే స్టేషన్ ఆవరణలో అక్కడక్కడ కనిపించటంతో పోలీసులు డాగ్ స్క్వాడ్తో చెకింగ్ చేపట్టారు. ముఖ్యమంత్రి పర్యటన మరుసటిరోజే ఈ సంఘటన జరగటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. శునకం నాటు బాంబును కొరికి ఉండకపోతే ప్రజలుకు ప్రాణ నష్టం జరిగి ఉండేదని రైల్వే అధికారులు నిర్లక్ష్యం వల్లే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఘనంగా పడమటి అంజన్న ప్రభోత్సవం

**పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు**



మక్తల్, డిసెంబర్ 3 వాయిస్ టుడే ప్రతినిధి: మఖ్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా.. బుధవారం రెండో రోజు ప్రభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం స్వామి వారికి పవమాన హోమం చేశారు. సాయంత్రం నెమలి వాహనంపై స్వామి వారి ఉత్సవ మూర్తిని ఉంచి ఊరేగించారు. అనంతరం ప్రభోత్సవంలో భాగంగా చిన్న రథంపై స్వామి వారిని ఉంచి భక్తులు రథాన్ని లాగారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ప్రాణేశాచారి, ఈవో కవిత, అర్చకులు ఆనంద తీర్థాచారి, విష్ణు తీర్థాచారి, అరవిందాచారి, విద్వాన్ రాఘవేంద్రాచారి, మానివి రామారావు,గోవింద్ రావు, ఆలయ సిబ్బంది శ్రీనివాస్, ధార్మిక సంస్థల ప్రతినిధులు, లక్ష్మారెడ్డి, బి కొండయ్య, బాల్చేడ్ మల్లికార్జున్, ఏ రవికుమార్, బిల్డర్ తాయప్ప, రాజశేఖర్ రెడ్డి, కల్లూరి నాగప్ప డాక్టర్ శ్రీరాములు, భక్తులు బజరంగ్దళ్ సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు పడమటి అంజన్న రథోత్సవం..**

గురువారం పడమటి ఆంజనేయ స్వామి రథోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు లక్షలాదిగా తరలివచ్చే అవకాశం ఉండడంతో కట్టుదిట్ట ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. భక్తులు సైతం నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు.

# ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురిచేస్తుంది






### అబద్దాల ప్రచారంతోనే కాంగ్రెస్ పరిపాలన....

### కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేస్తుంది ప్రతిపక్ష నాయకులు

హుస్నాబాద్, వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 3 :సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం సరికాదని ప్రతిపక్ష నాయకులు ఆరోపించారు ప్రభుత్వం ప్రశ్నించే గొంతులో నొక్కుతుందని దానిలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాల పేరిట హుస్నాబాద్ పట్టణానికి వస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి కేవలం సర్పంచ్ ఎన్నికల ప్రచారం కోసమే వచ్చినట్లు స్పష్టంగా కనబడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని జిమ్మిక్కులు చేసిన ప్రజలు నమ్మరు అని తెలుపుతున్నాం గతం లోనే గౌరవ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు అయినావి చెప్పి పట్టణం లో మరియు గ్రామాలల్లో పనుల కోసం శంకుస్థాపనలు చేసినారు వాటిని ఇప్పటికి కుడా ఇంకా కొన్ని పనులు ప్రారంభం కాలేదు మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేసిన పనులనే వాటినే తిరిగి గౌరవ ముఖ్య మంత్రి చే శంకుస్థాపన చేయిస్తున్నారు ఇది కేవలం ప్రజలను మభ్య పెట్టడానికి కోసం బహిరంగ సభ నిర్వహించి ఉనికి చాటుకుంటున్నారు తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదు మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హంగామా ఆర్భాటాలు చేయడమే తప్ప నిజంగా హుస్నాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే తపన లేదు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల గుండె చప్పుడు గౌరవెల్లి ప్రాజెక్టు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి రెండు సంవత్సరాలకు గడుస్తుంది కనీసం తట్టేడు మట్టి కుడా తీయలేదు కానీ ప్రతి మీటింగ్ లల్లో మైకులు పట్టుకొని గౌరవెల్లి ప్రాజెక్టు గురించి మాట్లాడుతారు గత ప్రభుత్వం లోనే ప్రాజెక్టు పనులు దాదాపు 98 శాతం పనులు పూర్తి అయినా ఇంకా మిగిలిన కొన్ని పనులు కుడా పూర్తి చేయలేక పోతున్నారు ప్రాజెక్టు కాలువల నిర్మాణం కోసం దాదాపు సంవత్సరం కిందనే 430 కోట్ల రూపాయలు నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది అని ప్రకటనలు చేసినారు కానీ నేటి వరకు కుడా కాలువల నిర్మాణం చేయడం కోసం భూ సేకరణ పూర్తి చేయలేదు కాలువల నిర్మాణం చేయకున్నా కనీసం ప్రాజెక్టు లో నీళ్లు నింపిన గ్రౌండ్ వాటర్ పెరిగే అవకాశాలు ఉండేవి కానీ పట్టించు కునే పరిస్థితి లేదు అదేవిధంగా పట్టణంలో ప్రతి వార్డు సి సి రోడ్ మరియు మురికి కాలువ నిర్మాణం కోసం 50 లక్షలు నిధులు మంజూరు చేసినావి చెప్పి వార్డు లో పనుల కోసం శంకుస్థాపనలు చేసినారు అవికూడా కొన్ని వార్డు ల్లో పనులు ప్రారంభం కాలేదు అదేవిధంగా పట్టణం లో 250 పడకల ఆసుపత్రి తీసుకొచ్చినాము అని చెప్పి గతం లో ఉన్న 150 పడకల ఆసుపత్రి భవనాన్ని కూల్చినారు కానీ వరకు అట్టి పనులు ప్రారంభించలేదు హుస్నాబాద్ ప్రాంతానికి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే వరద లాగా నిధులు తీసుక వస్తున్నాం అని గొప్పలు చెప్పుకొని కాలం గడుపుతున్నారు గతంలో జరిగిన శాసన సభ ఎన్నికల్లో ప్రజలను నమ్మించి ఓట్లు వేయంచుకొని అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు గడిచిన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పరిపాలన అని చెప్పుకుంటునే మరో పక్క ప్రజల కోసం పోరాడే ప్రతి పక్ష పార్టీ లపై కక్ష సాధింపులు కొనసాగిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వనిది ప్రజా పాలన కాదు కక్ష సాధింపు పాలన రాష్ట్ర%శీ% లో కొనసాగిస్తుంది ఇప్పుడు జరిగే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓటమి భయం పట్టుకుంది కాబట్టే రాష్ట్ర ముఖ్య మంత్రి అభివృద్ధి కార్యక్రమాల పేరిట జిల్లా ల బాట పట్టినారు ప్రజలను మభ్య పెట్టి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులను గెలిపించాలని తపనతో బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారు అవసరం వచినప్పుడు తప్పకుండా కాంగ్రెస్ పార్టీ కి తగిన బుద్ది చెప్పుతారు అని తెలుపుతున్నాం పోలీసులు ముందస్తు అరెస్టు వారిలో బి ఆర్ యస్ బి జె పి మరియు ఏ బి వి పి నాయకులు బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు ఎమ్ ఏ అన్వర్ పాషా నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి మాజీ ఎమ్ పి పి ఆకుల వెంకట్ మాజీ జడ్ పి టి సి బీలు నాయక్ భూక్యా లక్ష్మణ్ నాయక్ కుడితాడి భాస్కర్ మునిముని బొల్లి శ్రీనివాస్ కాయిత రాజేందర్ రెడ్డి శివరాం మరియు బి జె పి పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తు ల శంకర్ బాబు దొడ్డి శ్రీనివాస్ మండల అధ్యక్షులు భూక్యా సంపత్ నాయక్ బొల్లి శ్రీనివాస్ వరియోగుల అనంత స్వామి వెల్ల%శీ% డి సంతోష్ రాజేంద్ర ప్రసాద్ ఏ బి వి పి నాయకులు కంసాని రాకేష్,భీమగోని చరణ్,చెన్నూరి రాజేష్, బత్తుల సంతోష్,బత్తుల రాజు ఉన్నారు






# రామకృష్ణాపూర్ ఓపెన్‌కాస్ట్ ఫేజ్-2 ప్రజాభిప్రాయ సేకరణలో స్థానికుల ఆందోళనలు

## అధికారులు,యాజమాన్యం హామీలు

రామకృష్ణాపూర్ డిసెంబర్ 3 (వాయిస్ టుడే): మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ (ఓసీ) ఫేజ్ -2 ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని బుధవారం ఓసీ మహాలక్ష్మి కంపెనీ సమీపంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నిజామాబాద్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ పబ్లిక్ హియరింగ్‌కు ప్రజలు, యూనియన్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### అధికారుల ప్రారంభం. ప్రాజెక్ట్ వివరాల ప్రదర్శన

ప్రజాభిప్రాయ సేకరణకు ముందు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ జి. లక్ష్మణ్‌ప్రసాద్ ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ వివరాలను సమగ్రంగా వివరించారు. ప్రధాన అతిథులుగా హాజరైన మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, జిల్లా మెజిస్ట్రేట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ ఓపెన్ కాస్ట్ ఫేజ్%–%2 ప్రాజెక్టు అవసరాలు, తవ్వకాల విధానం, తగు జాగ్రత్తలు, పర్యావరణ పరిరక్షణ చర్యలపై వివరాలు అందించారు. ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలియజేయాలని ఆయన కోరారు.

### వివిధ పార్టీల నేతలు, సంఘాల వాదనలు

పబ్లిక్ హియరింగ్‌లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్మిక సంఘాలు, స్థానిక గ్రామ ప్రజలు వేదికపైకి వచ్చి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఓసీ విస్తరణ వల్ల కలిగే ప్రయోజనాలు, నష్టాలపై వారు సమగ్రంగా చర్చించారు.

### శాంతినగర్, ఆర్కే-4 గడ్డ వాసుల ఆందోళనలు

ప్రాజెక్టుకు సమీపంలో ఉన్న ఆర్కే%–%4 గడ్డ, శాంతినగర్ కాలనీవాసులు హియరింగ్ వేదిక ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. శాంతినగర్ కాలనీవాసులు ఒక్కొక్కరిగా తమ అభిప్రాయాలు తెలియజేస్తూ ఓసి ఫేజ్ 2 ప్రాజెక్ట్ వల్ల ఓసీ ధూళి, పొగ కారణంగా పిల్లలు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని,బాంబు బ్లాస్టింగ్ సమయంలో ఇళ్లు గోడలకు పగుళ్లు వస్తున్నాయి. మాకు ఆర్ అండ్ ఆర్ ద్వారా పునరావాసం ఆరోగ్యంతోబాధపడుతున్న వారికి కార్పొరేట్ వైద్యం అందించాలన్నారు..స్థానికులకు కాంట్రాక్ట్ ఉద్యోగాలు, ఇళ్ల స్థలాలు, ఆర్థిక సాయం తప్పనిసరిగా ఇవ్వాలి. అదే విధంగా పర్యావరణ కాలుష్యం తగ్గించే చర్యలు తక్షణమే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

### మందమర్రి ఏరియా జీఎం స్పందన – ప్రజలకు హామీలు

ప్రజలు భారీ సంఖ్యలో వచ్చి తమ సమస్యలను వినిపించినందుకు జీఎం రాధాకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో వెలువడిన ప్రతి సూచనను సింగరేణి యాజమాన్యానికి అందించి, పరిష్కారాలపై సానుకూల నిర్ణయాలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభావిత ప్రాంతాల్లో త్వరలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని, ప్రజలకు తాగునీటి వసతులు మెరుగుపరుస్తామని, పర్యావరణ పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తప్పకుండా అమలు చేస్తామని, స్థానిక అభివృద్ధి పనులకు డి ఎం ఎఫ్ టి నిధుల కేటాయింపుపై యాజమాన్యంతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతినగర్ వాసులు, ఆర్కే-4 గడ్డ ప్రజలు తెలిపిన ఒక్కో అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని, యాజమాన్యంతో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకునేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. పబ్లిక్ హియరింగ్ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన పోలీసు సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, యూనియన్ నాయకులు, పట్టణవాసులకు యాజమాన్యం తరఫున జీఎం రాధాకృష్ణ ధన్యవాదాలు తెలిపారు. రామకృష్ణాపూర్ ఓసీ ఫేజ్–2 ప్రజాభిప్రాయ సేకరణ పర్యావరణ ఆందోళనలు, ప్రజల డిమాండ్లు, సింగరేణి హామీలతో కూడిన కీలక సమావేశంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ఎస్ ఓ టు జి ఎం జి.ఎల్ ప్రసాద్, ఏఈసి టిజిపి సిబి రీజనల్ ఆఫీస్ నిజామాబాద్ పి తిరుపతి, మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు జీఎం ఎన్విరాన్మెంట్ కార్పొరేట్ బి సైదులు, జనరల్ మేనేజర్ సేఫ్టీ బెల్లంపల్లి రీజియన్ కే రఘుకుమార్ ,మందమర్రి తహసిల్దార్ సతీష్ యూనియన్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రామకృష్ణాపూర్ పట్టణ ప్రజలు ,పోలీస్ సిబ్బంది, సింగరేణి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





## డీజేఎఫ్(డబ్ల్యు)జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ కు వినతి పత్రం

నిర్మల్ జిల్లా ప్రతినిధి( వాయిస్ టుడే) డిసెంబర్ 3: నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న డి జె ఎఫ్ (డబ్ల్యూ) జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణారెడ్డి మరియు రాష్ట్ర అధ్యక్షులు కోల శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో పాత్రికేయులకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని, డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(వర్కింగ్) డీజేఎఫ్ (డబ్ల్యూ) నిర్మల్ జిల్లా అధ్యక్షులు కాంబ్లే సూర్యకాంత్ డిమాండ్ చేశారు. డీజేఎఫ్ (డబ్ల్యూ) జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు ప్రైవేట్ పాఠశాల లో 100% రాయితీ కల్పించాలని కోరుతూ నిర్మల్ జిల్లా పాలన అధికారి కార్యాలయం జిల్లా ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ కి యూనియన్ సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం లో అదనపు కలెక్టర్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. నిర్మల్ జిల్లా అధ్యక్షులు కాంబ్లే సూర్యకాంత్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో,చానలల్లో రిపోర్టర్లుగా ఉంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ పనిచేస్తున్నారు అందులో చాలామంది పేదరికంతో ఉన్న కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని,కనీసం సొంత ఇల్లు లేక కిరాయి ఇళ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులతో జర్నలిస్టులు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.సొంత ఇల్లు లేని జర్నలిస్టులకు అద్దె చెల్లించడం భారంగా మారిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని, ఇండ్ల స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఉప అధ్యక్షులు ఏ, సతీష్, బి ,విజయ్ , ప్రధాన కార్యదర్శి మారాజు గంగాధర్ కార్యదర్శి వైజ్ నాత స్వామి తాడిచెట్ల మధుకర్ కోశాధికారి అరుగుల పోశెట్టి ప్రచార కార్యదర్శి పవర్ సూర్యకాంత్ సభ్యులు బట్టి రాజు మమ్మద్ ఇషాక్ అలీ జవాన్ యువరాజ్ రాజుల రఘు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యలపై మహా ధర్నా

పెద్దపల్లి జిల్లా: డిసెంబర్. 3 (వాయిస్ టుడే) గోదావరిఖని: పన్నెండేండ్లుగా నిర్లక్ష్యానికి గురవుతున్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ... మాసాబ్ ట్యాంక్ లోని సమాచార కమిషనర్ కార్యాలయం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(%ఖఔజే%)ఆధ్వర్యంలో బుధవారం నాడు జరిగిన మహా ధర్నా అనూహ్యరీతిలో విజయవంతం అయ్యింది. టీయూడబ్ల్యూజే పిలుపుపై స్పందించి, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో జర్నలిస్టులు తరలి రావడం జర్నలిస్టుఈ మహా ధర్నాకు యూనియన్ అనుబంధ సంస్థలైన తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం, మహిళా జర్నలిస్టుల విభాగం, తెలంగాణ ఉర్దూ జర్నలిస్టుల సమాఖ్యలతో పాటు హైదరాబాద్ ప్రెస్ క్లబ్, జూబ్లీహిల్స్ హౌజింగ్ సొసైటీ, జవహర్ లాల్ హౌసింగ్ సొసైటీ, టీజేఏలు సంపూర్ణ మద్దతును ప్రకటించి మహా ధర్నాలో భాగస్వామ్యమయ్యాయి. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ మహా ధర్నాలో, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం. ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ,ఉప ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, నగునూరి శేఖర్, చిన్న పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్ కుమార్ రెడ్డి, రమేష్, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, కె.ఎన్.హరి, వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, హరీష్, జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, వి. యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి,మధు గౌడ్, ఫైసల్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఏ. రాజేష్, ఉర్దూ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్, సీనియర్ మహిళా జర్నలిస్టులు విమల, అత్తలూరి అరుణ, వాకటి మంజుల, కళ్యాణం రాజేశ్వరీ తదితరులు మాట్లాడారు.



## ప్రాథమిక పాఠశాలలో వికలాంగుల దినోత్సవం

నాగార్జునసాగర్ డిసెంబర్ 3 వాయిస్ టుడే ప్రతినిధి: హిల్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు పాటల పోటీలు మరియు వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మరియు వికలాంగుల పట్ల మనకు ఉండాల్సిన బాధ్యతలు అదేవిధంగా వికలాంగులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకాలు వారిపట్ల సమాజానికి ఉండవలసిన బాధ్యతలు, హక్కులు మొదలైన వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వికలాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రత్యేక సౌకర్యాలు గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామరాజు వెంకటరమణ మరియు ఉపాధ్యాయులు సతీష్ కుమార్, వెంకన్న ,ప్రసాదరావు ,రేణుక, సంధ్య, విజయ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మరియు సభ్యులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది. అనంతరం విద్యార్థులకుమిఠాయిలు బహుమతులు పంపిణీ చేశారు.

## కాసోజు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి వేడుకలు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా డిసెంబర్ 3 : (జడ్చర్ల )తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన వీరుడు శ్రీకాంత చారి ఆయన చూపిన త్యాగం,పోరాటం,ధైర్యం ఎప్పటికీ మార్గదర్శకం. మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల పట్టణంలో తెలంగాణ రాష్టం కోసం ప్రాణత్యాగం చేసిన అమరుడు కాసోజు శ్రీకాంత చారి 16వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘ నంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీకాంతాచారి త్యాగాన్ని గుర్తు చేసు కున్నారు. శ్రీకాంతాచారిని తెలంగాణ సమాజం ఎప్పటికీ మరిచిపోదన్నారు. ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

